ఆర్థిక క్రమశిక్షణతో అభివృద్ధి

- బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం
- రూ.260 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులు
- పాఠశాల తొలిరోజే పుస్తకాలు, దుస్తులు పంపిణీ
- త్వరలో వన మహోత్సవం
- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మీడియా సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్28 ప్రభాతవార్త: బిఆర్ఎస్ పాలనలో ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం అయిందని మహబూబ్ నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఏడు లక్షల కోట్ల రూపాయల అప్పును నెత్తిన వేసి పోయిందని అందుకు గాను నాలుగు నెలల కిస్తుల కింద38 వేలకోట్ల రూపాయలను కట్టడం జరిగింది. ఆర్థిక క్రమ శిక్షణ గత ప్రభుత్వం పాటించలేదని, కానీ రేవంత్‌రెడ్డి సారథ్యం లో ఆర్థిక క్రమశిక్షణ పాటిస్తూ, అత్యవసరమైన పనులను మాత్ర మే చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వంలో పేపర్ల మీద ఆర్డర్లు జరిగినవి తప్ప పనులు జరగలేదని, అధికారులతో చర్చించి ఎట్టకేలకు కొన్ని ప్రాజెక్టులు పూర్తి చేయడం జరిగిందని, అందులో ప్రధానంగా డ్రైనేజీ వ్యవస్థ ప్రధానమని ఆయన చెప్పారు. రూ.37 కోట్లతో మున్సిపాలిటీలోని డ్రైన్లను సిసి రోడ్ల ను క్షేత్రస్థాయిలో పరిశీలన చేసిన తరువాత అతి త్వరలోనే టెండర్లు పిలుస్తామని ఆయన స్పష్టం చేశారు. ఇంకా రూ. 47 కోట్లతో ప్రభుత్వానికి ప్రపోజల్స్ సిద్ధం చేసి పంపిస్తామన్నారు. రూ.260 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీను మెగా కంపెనీ లెటర్ ఆఫ్ ఇండెంట్ టెండర్ దక్కించుకుందని, ఇంకా రూ. 600 కోట్లతో ప్రపోజల్స్ తయారు చేసి కేంద్ర ప్రభుత్వానికి పంపించా మని, కేంద్ర ప్రభుత్వం స్క్రూటినీ కింద పెట్టడం జరిగిందని కేం ద్రం నుంచి వచ్చే ప్రతి పైసా అభివృద్ధికి వెచ్చిస్తామని ఆయన చెప్పారు. రాజకీయాలకతీతంగా ఎటువంటి భేషజాలకు పోకుండా అభివృద్ధి కోసం పని చేస్తామని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేయి చేయి కలిపితేనే అభివృద్ధి సాధ్యమని, అభివృద్ధి చేయాల్సిన బాధ్యత ప్రజాప్రతినిధిగా మాపై ఉందని ఆయన చెప్పారు. రాజకీయాలు హుందాతనంతో చేయాలని తెలి పారు. ముఖ్యమంత్రి మాకు మార్గదర్శకాలు ఇచ్చారు. ఆ విధం గానే పనిచేస్తామని ఆయన స్పష్టం చేశారు. త్వరలోనే వన మహోత్సవం నిర్వహిస్తామని, విధి విధానాలు రూపొంది స్తున్నట్లు ఆయన చెప్పారు. అధికారులతో కలిసి ప్రణాళికలు సిద్ధం చేసి చెట్లు నాటే కార్యక్రమాన్ని నిర్వహిస్తామని ఆయన తెలిపారు. విద్య విషయంలో మొట్టమొదటి సారిగా పాఠశాల మొదటిరోజే విద్యార్థులకు ఉచితంగా పాఠ్య పుస్తకాలు, యూని ఫాం పంపిణీ చేయడం చాలా ఆనందంగా ఉందని ఆయన చెప్పారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు కూడా పాఠ్య పుస్తకాలు ఉచితంగా అందించామని తెలిపారు. విద్యా వ్యవస్థ విప్లవాత్మక మార్పులకు కాంగ్రెస్ పార్టీ శ్రీకారం చుట్టిందని ప్రతి పాఠశా లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని అందులో భాగంగా విద్యుత్, మైనర్ రిపేరు, తాగునీరు అవస రాలు, బాత్రూమ్‌ల నిర్మాణాలు పాఠశాలలకు రంగులు వేయడం లాంటివి పూర్తయిందని, కొన్ని పాఠశాలలో ఇంకా రంగులు వేయడం పూర్తి కాలేదని ఆయన వివరించారు. ఏకకాలంలో 18 వేల మంది టీచర్లకు పదోన్నతులు కల్పించడం జరిగింది. ఆన్‌లైన్‌లో పూర్తి పారదర్శకంగా అధికారుల పర్యవేక్షణలో ఈ పదోన్నతులు జరుగుతున్నాయని ఎవరి ప్రమేయం లేకుండా పూర్తి స్వేచ్ఛ అధికారులకు ఇచ్చినట్లు ఆయన తెలిపారు. పాఠ శాలలో నిర్వహణకు మహిళా సంఘాల సభ్యులకు బాధ్యతలు అందించామని వీరి చేతిలో ఉంటే విద్యా వ్యవస్థ బలపడు తుందని ముఖ్యమంత్రి ఎంతో ఆలోచించి సరైన నిర్ణయం తీసుకున్నారని ఆయన తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, సిరాజ్ ఖాద్రి, లక్ష్మణ్ యాదవ్, సిజె బెన హర్, సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

కళాశాలను రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా తయారు చేద్దాం

◆యువత చేతిలోనే దేశ భవిష్యత్ ◆సమస్య ఏదైనా నా దృష్టికి తెస్తే పరిష్కరిస్తా
◆ఉచితంగా స్టడీ మెటీరియల్స్ అందిస్తా ◆మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఉచిత స్టడీ మెటీరియల్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 28 ప్రభాతవార్త: యువత చేతిలోనే దేశ భవిష్యత్తు ఉందని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాలలో రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఉచితంగా అందించే పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై విద్యా ర్థులకు పాఠ్య పుస్తకాలు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం,ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తూ పేద బడుగు బలహీన వర్గాల విద్యార్థులకు అండగా నిలుస్తుందన్నారు. ఇంటర్ విద్య మన భవిష్య త్తుకు పునాది వేసి మన భవిష్యత్తు గమనాన్ని నిర్ణయించే సమయమని ఈ సమయాన్ని సరిగ్గా ఉపయోగించుకుంటే మీ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవచ్చని, చెడు అలవా ట్లకు, చెడు స్నేహితులకు దూరంగా ఉంటూ మీ తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా నడుచుకోవాలని, ఏదైనా జీవితంలో ఏదైనా లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని ఆయనవిద్యార్థులకు సూచించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో మమేకమై వారి లక్ష్యాలను గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అధ్యాపకులు విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఈ కళాశాల నుంచి డాక్టర్లుగా, ఇంజనీర్లుగా తయారు కావడానికి కృషి చేయాలని ఆయన అధ్యాపకులకు సూచించారు. కావాల్సిన మెటీరియల్స్‌ను అందించేందుకు తాను సిద్ధంగా ఉన్నానని ఆయన ఆయన హామీ ఇచ్చారు. రానున్న ఇంటర్ పరీక్షల్లో ఉత్తమ ఫలి తాలు సాదించేందుకు అందరూ కలిసి ఈ కళాశాలకు పేరు ప్రతిష్టలు తేవాలని ఆయన చెప్పారు. కార్యక్రమంలో బాలుర జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ భగవంతాచారి, ఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గోపాలకృష్ణ, పిఆర్‌టియు వ్యవస్థాపక అధ్యక్షులు హర్షవర్ధన్‌రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, లెక్చరర్స్ నర్సింహ్మారెడ్డి, నందూరి శ్రీనివాస్ పాల్గొన్నారు.

మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగులాంబ గద్వాల / నారాయణపేట



ప్రతి ఎకరాకు సాగునీరు

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

అధికారులతో కలిసి ప్రాజెక్టును పరిశీలిస్తున్న మంత్రి జూపల్లి

కొల్లాపూర్, జూన్ 28 ప్రభాతవార్త: రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో ప్రాజెక్టుల కింద ప్రతి ఎకరాకు సాగునీరు అందించడమే ధ్యేయంగా ప్రభుత్వం పని చేస్తుం దని అందులో భాగంగా ఉమ్మడి పాలమూరు జిల్లాలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పనులను త్వరి తగిన పూర్తి చేయాలని, మహాత్మా గాంధి కల్వకుర్తి ఎత్తిపోతల పథ కం ద్వారా ఖరీఫ్‌కు ప్రతి ఎకరానికి సాగు నీరందించాలని, రాష్ట్ర ఎక్సైజ్‌శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అధికారులను ఆదేశించారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, ఇరిగేషన్ అధికారులతో కలిసి కొల్లాపూర్ ప్రాంతంలోని నర్లాపూర్ వద్ద పాలమూరు ప్రాజెక్టు పనులు, మహాత్మా గాంధి కల్వకుర్తి ఎత్తిపోతల పథకం పంపుల పురోగతిని మంత్రి జూపల్లి కృష్ణారావు పరిశీలించారు. అనంతరం ఇంజనీరింగ్ శాఖ అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ పాలమూరు ప్రాజెక్టు నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, కెఎల్ఐ ద్వారా ఖరీఫ్ సీజన్‌లో రైతులకు ప్రతి ఎకరానికి సాగునీరును అందించాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య ఉద్దేశమన్నారు. ప్రాజెక్టులు కట్టడం ఎంత ముఖ్యమో ప్రతి రైతు పొలంలోకి సాగు నీరందించడమే ప్రభుత్వ లక్ష్యమని, చివరి ఆయకట్టుకు సాగునీరందించడానికి చిత్తశుద్ధితో పని చేస్తున్నామని మంత్రి తెలిపారు. ప్రాజెక్టు కెనాల్స్‌ను పరిశీలించి వారం రోజుల్లో పూర్తిస్థాయి నివేదిక ఇవ్వాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. కెనాల్స్ పూడిక, పిచ్చి మొక్కలను తొలగించేందుకు వ్యయ అంచనాలు రూపొందించి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. ఫీల్డ్ ఛానల్స్‌కు రైతులు సహ కరించాలని సూచించారు. ఫీడర్ కెనాల్‌ను పూడ్చివేస్తే సంబంధిత రైతులపై చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశిం చారు. జిల్దార్ తిప్ప ప్రాజెక్టు కింద ఉన్న ఆయకట్టుకు నీరందించడానికి బాచారం కాలువ సర్వే చేసి సాధ్యా సాధ్యాలు పరిశీలించి నివేదికలను రూపొందించి ఇవ్వాలని మంత్రి సూచించారు. పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్‌ను త్వరగాపూర్తి చేయాలని, కృష్ణా జలాల నుంచి మన పూర్తిస్థాయి వాటాను ఉపయోగించు కోవాలని ఆయన సూచించారు. మోటార్లు త్వరగా బిగించి పనులు పూర్తి చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ను ఆయన పరిశీలించారు. నార్లాపూర్ నుంచి మిషన్ భగీరథ పనులు, పంప్‌హౌస్ పనులను వెంటనే పూర్తి చేయా లని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రాజెక్టు కింద తమ ఇండ్లు కోల్పోయిన గ్రామాల ప్రజలకు ఆర్అండ్ఆర్ ద్వారా బోడబండ, సున్నపుతండా అంజనాగిరి తండా, ఒడ్డే గుడిసెలు, దుల్యానాయక్ తండా పునరా వాస గ్రామాలకు మౌలిక వసతులు కల్పనకు చర్యలు తీసుకోవాలన్నారు. రహదారులు ఎల్లూరు నుంచి నార్లాపూర్, ఎల్లూరు నుంచి మొలచింతపల్లి రహదారుల నిర్మాణానికి ప్రతిపాదనలు రూపొందించి,త్వరగా పనులు పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. మంత్రి వెంట సీఈ విజయభాస్కర్‌రెడ్డి, ఎస్ఈ సత్యనారాయణరెడ్డి, ఈఈలు, శ్రీనివాస్‌రెడ్డి, రవిందర్, మురళీ, శ్రీకాంత్, పార్థసారథి పాల్గొన్నారు.

గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

●కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

ఆలయంలో ఎమ్మెల్యే దంపతులను సన్మానిస్తున్న ఆలయ అర్చకులు

కల్వకుర్తి, జూన్ 28 ప్రభాతవార్త: గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పేర్కొ న్నారు. మహాత్మాగాంధీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం సాధించా లంటే గ్రామాలు అభివృద్ధి చెందా లని, గ్రామాలు అభివృద్ధి చెందితే రాష్ట్రం అభివృద్ధి సాధించి దేశ పురోగాభివృద్ధిలోకి వస్తుందని ఆయ న పేర్కొన్నారు. కల్వకుర్తి నియోజకవర్గం కడ్తాల్ మండలం మైసిగండి గ్రామంలో మైసమ్మ దేవాలయం వద్ద రూ.15 లక్షల నిధులతో చేపట్టే సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే కసిరెడ్డి నారా యణరెడ్డి భూమి పూజ చేసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి సహకారంతో కల్వకుర్తి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరుస్తానన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. గ్రామాల్లో మౌళిక సదుపాయాలను డ్రైనేజీ వ్యవస్థ, నీటి సమస్య, విద్యుత్ దీపాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు చేపడు తానన్నారు. అంతకు ముందు మైసిగండి మైసమ్మ అమ్మ వారిని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయ ణరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యే దంపతులను పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక అర్చన కార్యక్రమాలు నిర్వహించి స్వామి వారితీర్థ ప్రసాదాలను అందించారు. అనంతరం ఎమ్మెల్యే దంపతులను ఆలయ అర్చకులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

జులై 1 నుంచి ఆపరేషన్ స్మైల్

●నెల రోజులపాటు అవగాహన కార్యక్రమాలు ●ఎస్పీ డి. జానకి ధరావత్

మాట్లాడుతున్న ఎస్పీ జానకి ధరావత్

మహబూబ్‌నగర్ బ్యూరో, జూన్ 28 ప్రభాతవార్త : జులై 1 తారీ ఖు నుంచి 31వ తేదీ వరకు నెల రోజులపాటు ఆపరేషన్ స్మైల్ 10 వివిధ అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు జిల్లా ఎస్పీ జానకి ధరావత్ తెలిపారు. శుక్ర వారం మహబూబ్‌నగర్ పోలీస్ కార్యాలయం ఎస్పీ ఛాంబర్‌లో నిర్వహించిన సమావేశంలో ఆమె మాట్లాడారు. 14 ఏళ్లలోపు వయసు గల బాలబాలికల సంరక్షణ గురించి ఈ ఆపరేషన్ స్మైల్ నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలోని వ్యాపారస్తులు, ఇతర చిన్న చిన్న షాప్ ఓనర్స్ 14 ఏళ్లలోపు పిల్లలను పనిలో ఉంచుకోకూడదని, అలా ఎవరైనా పెట్టుకుంటే వారిపై కేసులు నమోదు చేస్తామ న్నారు. టౌన్‌లో కూడళ్ల దగ్గర బిక్షాటన చేస్తున్న పిల్లలను కూడా రెస్క్యూ చేయాలని అలాగే మిస్సయిన చిల్డ్రన్స్ వివరాలు కూడా దర్పన్ యాప్‌లో అప్‌లోడ్ చేయాలని అన్నారు. అధికారులందరు కూడా సమన్వయంతో పని చేయాలని ఆదేశించారు. బాల్య వివాహాలపై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములు, డిఎంహెచ్ఓ కృష్ణ, సిడబ్ల్యుసి ఛైర్‌పర్సన్ ఎండి నయీముద్దిన్, డిసిఆర్‌బి డీఎస్పీ రమణారెడ్డి, లేబర్ ఆఫీసర్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు

●నారాయణపేట ఎమ్మెల్యే డా.చిట్టెం పర్ణికరెడ్డి

కోయిల్‌కొండ,జూన్ 28 ప్రభాతవార్త : అధికారుల విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవని నారాయణపేట ఎమ్మెల్యే డా. చిట్టెం పర్ణికరెడ్డి హెచ్చరించారు. శుక్రవారం మండల కేంద్రమైన కోయిల్‌కొండలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిపి శిశికళ అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశానికి ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మండల సర్వసభ్య సమావేశానికి ఆలస్యంగా వస్తే కఠిన చర్యలు తప్పవన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. కార్యక్రమంలో జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి, వైస్ ఎంపిపి కృష్ణయ్య, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల కో ఆప్షన్ మెంబర్ ఖాజా, ఎంపిడిఓ కాలప్ప, మండల తహసిల్దార్ భరత్ పాల్గొన్నారు.

వర్షాకాలంలో పరిసరాల్లో ప్రాంతాలు పరిశ్రమంగా ఉంచుకోవాలి

●వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

ఉద్యోగుల రికార్డులను తనిఖీ చేస్తున్న జిల్లా కలెక్టర్

వనపర్తి ప్రతినిధి జూన్28 ప్రభాతవార్త: వర్షాకాలంలో పరిసరాల్లో నిలువ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని శుక్రవారం డ్రైడే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి వీపనగండ్ల, చిన్నంబావి మండలాల్లోపర్యటించి డ్రైడేనిర్వహణను పరిశీలించారు. ఉదయాన్నే వీపనగండ్ల మండలం గోవర్ధన గిరి, వీపనగండ్ల, చిన్నంబావి, అమ్మయిపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో డ్రైడే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిలువ నీరుఉండకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. డ్రైడే రోజున పంచాయతీ సెక్రటరీ, అంగన్వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రైడే, దోమలవ్యాప్తిఎలాజరుగుతుందో వివరించాలన్నారు. కలెక్టర్ స్వయం గా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లోని లువ ఉన్ననీటిని పడేయాల్సిందిగా ఆదేశించారు. పంచాయతీ సెక్రటరీ లు,అంగన్వాడీ,ఆశావర్కర్లు ప్రజలకుడ్రైడేపై అవగాహన కల్పిస్తున్నా రా?ఇంటికి వచ్చి ఏమంటున్నారుఅని ప్రజలతో ఆరా తీశారు. ప్రతి గ్రామ పంచాయతీలో డ్రైనేజ్ నిర్వహణ,మిషన్ భగీరథ నీటి ట్యాం కుల నిర్వహణ,మల్టి పర్పస్‌వర్కర్‌ల హాజరు రిజిస్టరు (3) రిజిస్ట ర్లు తప్పకుండా పెట్టి సక్రమంగా నిర్వహించాలని పంచాయతీ సెక్ర టరీలను ఆదేశించారు. అనంతరం చిన్నంబావి మండలం తహసి ల్దార్ కార్యాలయంలో ధరణి ఫిర్యాదులను పరిశీ లించారు. దరణి ఫిర్యాదులు తహసిల్దార్ లాగిన్‌లో వచ్చిన వాటిని ఎప్పటికప్పుడు సమగ్రపరిశీలన జరిపిపరిష్కరించాలని తహసిల్దార్‌ను ఆదేశించారు.

అమ్మ ఆదర్శ పాఠశాల పనుల పరిశీలన: చిన్నంబావి మండలం వెల్టూరు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలిం చారు. విద్యార్థులకు తాగునీటి కోలాయిలు, మరుగుదొడ్లు, తరగతి గదుల్లో లైట్లు, ఫ్యాన్‌లు ఏర్పాటు ఇంకా కొనసాగుతున్న మర మ్మత్తు పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. విద్యార్థులతో ముచ్చటించి వారి అభ్యసన సామర్థ్యాలను పరిశీలించారు. మూడవ తరగతి ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు కుడికలు,గుణింతాలు,చదవడంపై కలెక్టర్ సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థుల నమోదు శాతం పెంచాలని ఆదేశించారు.

చిన్నంబావి మండలంలో గ్రోమోర్ రైతు సేవా కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ.. గ్రోమోర్ రైతు సేవా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మి కంగా తనిఖీ చేశారు. ఎరువుల స్టాక్ నిలువ, విత్తనాల నిలువ, ఇప్పటి వరకు అమ్మిన విత్తనాలు, ఎరువులు, మిగిలి ఉన్న స్టాక్‌ను పోస్ టెర్మినల్ యంత్రంతో సరిచూసుకున్నారు. స్టాక్ సరిపో వడంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్,వీపనగండ్ల ప్రత్యేక అధికారి లక్ష్మప్ప, చిన్నంబావి తహసి ల్దార్ ఇక్బాల్, ఎంపీడీఓ రమణ, పంచాయతీ సెక్రటరీలు ప్రజాప్రతి నిధులు కలెక్టర్ వెంట పాల్గొన్నారు.

మామ అల్లుళ్ల.. ఇలాఖాలో బీఆర్ఎస్ మూడోస్థానం

-బీఆర్ఎస్ ఓట్లు బీజేపీకి మళ్లించిన ఘనత కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావుది: అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

మాట్లాడుతున్న అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ

అచ్చంపేట, జూన్28 ప్రభాతవార్త: మామ అల్లుళ్ల ఇలాఖా సిద్దిపేటలో బీఆర్ఎస్ పార్టీకి ఎదురే లేదని విర్రవిగిన పార్టీ మూడోస్థానానికి పడి పోవడం అసమర్థ పాలనకు నిదర్శనమని అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ ఎద్దేవా చేశారు. శుక్రవారం అచ్చంపేట పట్ట ణం లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో తమ ఉనికిని కాపాడుకోవడానికి బీఆర్ఎస్ నాయకులంతా తమ ఓటు బ్యాంక్‌ను బీజేపీకి మళ్లించిన ఘనత కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు దక్కిందని ఆయన ఆరోపించారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి రూ.400కోట్లుఖర్చు చేసిన ఎంపీగా గెలువలేదని ఆయన గుర్తు చేశారు. హరీష్‌రావు రెడిమెడ్ రాజకీయ నాయకుడని, అమెరికాలో పనిచేసుకుంటూ తండ్రిని అడ్డు పెట్టుకొని రాజకీయాల్లోకి వచ్చి అంతా నాదేనని షో చేస్తున్నారే తప్ప తెలంగాణ రాష్ట్రాన్ని అభి వృద్ధిలో నడిపించాల్సింది పోయి అప్పుల ఊబిలో నెట్టిన ఘనత కల్వ కుంట్ల కుటుంబానికే దక్కిందని ఆయన దుయ్యబట్టారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన సందర్భంలో తెలంగాణ రాష్ట్రం ధనిక రాష్ట్రంగా పేరొందినకల్వకుంట్ల కుటుంబ పాలనలో ఆర్థికంగా దిగజారిపోయింద న్నారు. హరీష్‌రావు వాస్తవాలు తెలుసుకోకుండా నోటికొచ్చినట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై ఆరోపణలు చేస్తే సహించేది లేదని ఆయన హెచ్చరించారు. గురువారం మాజీ మంత్రి హరీష్‌రావు మీడి యా సమావేశంలో మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో బీజేపీ పార్టీకి లీడ్ వచ్చిందని, అర్ధరాత్రి అవస్తవాలు మాట్లాడిన హరీష రావు వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని, వంగూరు మండలం కొండారెడ్డిపల్లి గ్రామంలో 15,16వ బూత్‌లు ఉన్నాయని, 15వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి 694, బీజేపీకి 103 ఓట్లు వచ్చాయని, 16వ బూత్‌లో కాంగ్రెస్ పార్టీకి 527, బీజేపీకి 135 ఓట్లు వచ్చాయనే విషయాన్ని తెలుసుకొని మాట్లాడితే బాగుంటుందని ఆయన గుర్తు చేశారు. రేవంత్‌రెడ్డి స్వగ్రామంలో బీజేపీకి లీడ్ వచ్చిందని వ్యాఖ్యలు చేయడం హరీష్‌రావుకు సిగ్గుచేటుకరమని, మీడియా సమావేశంలో మాట్లాడిన మాటలను వెనక్కి తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి అంచెలంచెలుగా ఎదుగుతూ జెడ్పీటీసీ, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేగా గుర్తింపు తెచ్చుకొని ప్రస్తుతం తెలంగాణ ముఖ్య మంత్రిగా కొనసాగుతూ ప్రజల కష్టాలను కడతేర్చేందుకు ముందుకు సాగుతుంటే లేనిపోని ఆరోపణలు చేసి మీ విలువలను దిగజార్చు కోవద్దని ఆయన అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఇష్టానుసారంగా మాట్లా డితే ఊరుకునేది లేదని, తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ 2 పార్టీలు ఏకమై తమను రక్షించుకో వడానికి బీఆర్ఎస్ పార్టీ ఓట్లన్ని బీజేపీకి వేయించిన ఘనత మీది కాదా అని, మీరు గెలిచే స్థానాల్లో కూడా బలహీనమైన అభ్యర్థులను బరిలో దింపి పరోక్షంగా బీజేపీ పార్టీ అభ్యర్థుల గెలుపుకు కృషి చేసిందిమీరు కదా అనిప్రశ్నించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ అనం తరెడ్డి,మంత్రియానాయక్,అనంతరెడ్డి, వెంకట్‌రెడ్డి, హరినారాయణ గౌడ్, పండిత్‌రావు, మాజీ ఎంపీపీ రామనాథం తదితరులు ఉన్నారు.

జూరాల డ్యామ్ ప్రధాన కాల్వ ధ్వంసం

పట్టించుకోని అధికారులు, పాలకులు

దెబ్బతిన్న జూరాల ప్రధాన కుడి కాలువ

గద్వాల ప్రతినిధి ,జూన్ 28 ప్రభాతవార్త: జోగులాంగ గాద్వల జిల్లా జేరాల డ్యామ్ సోమనాద్రి ప్రధాన కుడి కాలువ వద్ద తూమ్ ధ్వంసం అయినా ఇరిగేషన్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదని రైతులు ఆరోపిస్తున్నారు ప్ర

ఘనంగా వాసవీమాత పల్లకిసేవ

వాసవీమాత అమ్మవారికి పూజలు చేస్తున్న భక్తులు

దేవరకద్ర,జూన్28 ప్రభాతవార్త: దేవరకద్రలోని శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించారు. ప్రతి శుక్రవారం అమ్మవారి పల్లకిసేవ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అందులో భాగంగానే ఈ పవిత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు.అలాగే అమ్మవారికి అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అమ్మవారిని పల్లకిలో తీసుకొని దేవస్థానం చుట్టూ ప్రదిక్షణలు నిర్వహించారు. పురోహి తుల వేధమంత్రాలు,భక్తులు హరినామశ్చరణల మద్య ఈ సేవ ముందుకు కదిలింది. అనంతరం అమ్మవారికి అర్చకుడు హరిశంకరశర్మ అధ్వర్యంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవిమాత అమ్మవారు భక్తులకు అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. భక్తులకు అల్పాహారం ఏర్పాటు చేశారు.

ఘనంగా కుంకుమార్చన: దేవస్థానంలో శ్రీ చక్రాలతో అమ్మవారికి కుంకుమార్చన పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలితా సహస్రనామ పారాయణం కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. పంచామృతాలతో అమ్మవారికి ప్రత్యేక అభిషేక పూజ నిర్వహించారు.మహామంగళహారతి, ప్రసాద వితరణ తదితర కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కమిటీ అధ్యక్షుడు కల్వకన్నయ్యశెట్టి,మహిళాసంఘం అధ్యక్షురాలు గుద్దేటి మంజులరాణీ, జిల్లా విశ్వహిందూ పరిషత్ అధ్యక్షుడు గుద్దేటి చంద్రయ్యలతో పాటు స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్యలో పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిని సన్మానించిన ఎంపిపి

పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యగౌడ్ దంపతుల్ని సన్మానిస్తున్న ఎంపిపి

భూత్పూర్,జూన్28,ప్రభాతవార్త: జూన్ 30న పదవీ విరమణ చేయనున్న పోతులమడుగు పంచాయతీ కార్యదర్శి వెంకటయ్యగౌడ్‌ను శుక్రవారం ఎంపిపి కార్యాలయంలో ఎంపిపి కదిరే శేఖర్‌రెడ్డి ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిపి కదిరే పదవీ విరమణ పొంద నున్న వెంకటయ్యగౌడ్ దంపతుల్నిశాలువులు,పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ వెంకటయ్యగౌడ్ గడిచిన రెండేళ్ల కాలంగా పంచాయతీ కార్యదర్శిగా సమర్థవంతంగా పనిచేసి మంచిపేరు తెచ్చుకున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నరేష్‌గౌడ్,ఎంపిడిఓ ప్రభాకర్‌చారి,ఎంపిఓ శ్రీదేవి,ఎంపీటీసీలు పుల్లయ్య, ఊషయ్య ఇతర సిబ్బంధి పాల్గొన్నారు.

తాటిపర్తిలో క్షయవ్యాధి నివారణ శిబిరం

క్షయవ్యాధి శిబిరంలో పరీక్షలు నిర్వహిస్తున్న భూత్పూర్ పీహెచ్‌సీ ఎంఓ డాక్టర్ రబ్

భూత్పూర్,జూన్ 28,ప్రభాతవార్త: భూత్పూర్‌మండలం తాటిపర్తి గ్రామంలోని ఎస్‌సీ సబ్‌సెంటర్ రైతు వేదిక భవనంలో శుక్రవారం భూత్పూర్ పీహెచ్‌సీఆధ్వర్యంలో క్షయవ్యాధి నివారణ శిబిరం(టీబిఎసిఎఫ్) నిర్వహించారు.ఈ శిబిరంలో 107మందికి ఎక్స్‌రే పరీక్షలు నిర్వ హించి 41మంది అనుమానితులకు తమడ,కళ్లె పరిక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారిణి డాక్టర్ సంధ్యాకిరణ్మయితో పాటు పీహెచ్‌సీ వైద్యులు డాక్టర్ మొహ్మద్ అబ్దుల్ రబ్,సీహెచ్‌ఓ అయూబ ్ఖాన్,ఐసీఎంఆర్ సిబ్బంధి,పీహెచ్‌సీ హెల్త్ సూపర్‌వైజర్ సుధాకర్,హెల్త్ అసిస్టెంట్లు శ్రీనివాసులు,ఒబేద్,రజిత,టీబీ సిబ్బంధి,ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

గురుకులలో ఎన్నికల విధానంపై అవగాహన

గురుకులలో ఎన్నికలు నిర్వహిస్తున్న దృశ్యం. ఓటు హక్కును వినియోగించుకుంటున్న విద్యార్థి

కొత్తకోట, జూన్28 ప్రభాతవార్త : కొత్తకోట సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 2024-25 సంవత్సరానికి స్కూల్ కౌన్సిల్ విద్యార్థి ప్రతినిధులను ఎన్నుకునేందుకు శుక్రవారం విద్యార్థులకు ఎన్ని కలు నిర్వహించినట్లు గురుకుల ప్రిన్సిపల్ మాలతీ తెలిపారు. ఈ ఎన్నికలలో స్కూల్ కెప్టెన్, వైస్ కెప్టెన్ తో పాటు లిటరరీ, కల్చరల్, స్పోర్ట్స్, హెల్త్, డిసిప్లెన్ కెప్టెన్లు, వైస్ కెప్టెన్లను పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థినులు ఓటు వేసి ఎన్నుకున్నారని తెలిపారు. ఈ ఎన్నికలను సార్వత్రిక ఎన్నికల మాదిరిగానే అదే పద్ధతిలో నిర్వహించి ప్రజాస్వామ్య దేశంలో ఎన్నికల ప్రాధాన్యతను విద్యార్థులు అర్థం చేసుకునే అవకాశం కల్పించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ బృందాన్ని ప్రిన్సిపల్ పి.మాలతి అభినందించారు. ఈ విధంగా నిర్వహించే మాదిరి ఎన్నికలు భావి పౌరులకు వారి బాధ్యతను తెలియజేస్తాయని ఈ సందర్భంగా వ్యాఖ్యా నించారు. సోమవారం విజేతలైన విద్యార్థి ప్రతినిధుల ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కొరటికల్‌లో సెంటర్ లైట్లు ఏర్పాటు

ఉప్పునుంతల,జూన్28 ప్రభాతవార్త: మండలంలోని కొరటికల్ గ్రామంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. వంశీకృష్ణ సహకా రంతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. లైట్లను కంసానిపల్లి ఎంపిటిసి గోపిరెడ్డి అనురాధ రఘుపతిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఎంపిటిసిరాధా రఘుపతిరెడ్డితో పాటు అచ్చంపేట జడ్పీటిసి మంత్రి యానాయక్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు గోపిరెడ్డి వెంకట్‌రెడ్డి, మండల రైతు కిసాన్ మేళా అధ్యక్షుడు గోపిరెడ్డిరమేష్‌రెడ్డి, బిఎల్ఓ శేఖర్‌రెడ్డి,కాంగ్రెస్‌పార్టీగ్రామనాయకులు,యువకులు పాల్గొన్నారు.

వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం..!

●వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి జూన్28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాను మాదక ద్రవ్యాల రహిత జిల్లాగా తీర్చిదిద్దుతాం అని శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా స్థాయి నార్కోటిక్ కమిటీ సమన్వయ సమావేశం నిర్వహించగా కలెక్టర్ జిల్లాలో ఇప్పటి వరకు ఉన్న గంజాయి సాగు కేసులు, మాదక ద్రవ్యాలు వాడుతున్న వారి కేసులపై ఆరా తీయగా డిఎస్పీ కృష్ణ కిషోర్ వివరాలు తెలిపారు. 2016 నుండి జిల్లాలో (3) గంజాయి సాగు చేస్తున్న వారిపై కేసులు ఉన్నాయని, వాడిన వారు 17 కేసులు నమోదు అయినట్లు తెలిపారు. స్పందించిన జిల్లా కలెక్టర్ గంజాయి సాగు పై వ్యవసాయ విస్తీర్ణాధికారుల ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. సాగును గుర్తించాల్సిన బాధ్యత ఏ.ఈ.ఓ లపై ఉందన్నారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో,కళాశాలల్లో యాంటి డ్రగ్ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీలు ఏర్పాటు చేసినట్లు మండల విద్యాధికారి ధ్రువీకరణ చేసి ఇవ్వాల్సిందిగా ఆదేశించారు. అన్ని సంక్షేమ హాస్టళ్లలో ను గురుకుల, కే.జి.బి.వి ల్లోనూ కమిటీలు ఏర్పాటు చేసి విద్యార్థులకు మాదక ద్రవ్యాల వినియోగం వల్ల వచ్చే అనర్థాలపై అవగాహన కల్పించాలన్నారు. ఎక్కడైనా మాదక ద్రవ్యాల ఉత్పత్తి కానీ వాడకం కానీ జరిగినట్లు తెలిస్తే 871267

జిల్లా ఉన్నత శాఖ అధికారుల సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

1111 టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయాలని సూచించారు. జిల్లాలో మాదక ద్రవ్యాల వినియోగం వాటి అనర్తాల పై విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి ఎఫ్ ఓ నవీన్ రెడ్డి, ఆర్డీఓ పద్మావతి, డిఎస్పీ కృష్ణ కిషోర్, అబ్కారీ శాఖ సుపరింటెండెంట్ ప్రభు వినయ్, రవాణా శాఖ అధికారి మానస, విద్యా శాఖ అధికారి గోవిందరాజులు, సంక్షేమ శాఖ అధికారులు, డ్రగ్ ఇన్స్పెక్టర్ లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహ విద్యార్థుల సమస్యలను పరిష్కరించండి

● ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు శివకుమార్

గద్వాల ప్రతినిధి జూన్ 28 ప్రభాతవార్త: జిల్లాలో సంక్షేమ వసతి గృహ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు వసతి గృహ విద్యార్థుల సమస్యల పరిష్కరించాలని స్థానిక జిల్లా కార్యాలయంలో అధికారి శ్వేతా ప్రియదర్శిని కి వినతి పత్రం అందజేశారు. జిల్లాలోని 29 ఎస్సీ, ఎస్టీ, బీసీ సంక్షేమ వసతి గృహాల్లో దాదాపుగా 3500 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని వీరి సమస్యలు పరిష్కరించాలని డిమాండు చేశారు. 9 హాస్టల్ వార్డెన్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, దీని వల్ల వార్డెన్ లకు అదనపు బాధ్యతలు అప్పగించారని పూర్తిస్థాయిలో వార్డన్‌లు గాడి తప్పిందని అన్నారు. విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా వర్కర్లు లేకపోవడం వల్ల వసతి గృహాలు,మురికి కుపాలుగామారాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఉండవెల్లి, రాజోలి, గద్వాలలోని బీసీ బాలుర బీసీ బాలికల కళా శాల వసతి గృహాలకు నూతన భవనాలు నిర్మించాలని డిమాండు చేశారు. గట్టు, అలంపూర్ లో వసతి గృహాలలో విద్యార్థుల సంఖ్య తగ్గడానికి వార్డెన్ల నిర్లక్ష్యమే కారణమని అన్నారు.విద్యార్థుల సంఖ్య తక్కువగా ఉందనే నెపంతో వసతి గృహాల మూసివేతలకు చర్యలు తీసుకుంటే తీవ్రస్థాయిలో ఉద్యమిస్తామని హెచ్చరించారు. ధరూర్‌లో బాత్రూమ్స్ ఉన్న నీరు అందుబాటులో లేకపోవడం వల్ల ప్రారంభించలేదని, దీని వల్ల విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు గురి అవుతున్నారని అన్నారు. మల్దకల్ వసతి గృహానికి సొంత ప్రహారీ గోడ నిర్మించారని డిమాండు చేశారు. మరుగుదొడ్లు సమస్య తీవ్రంగా ఉందని దీని వల్ల విద్యార్థులు బహిర్భూమికి బయటకు వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ బాలికల బాలుర, కళాశాల వసతి గృహాలు, కళాశాలకు చాలా దూరంగా ఉన్నాయని, అందువల్ల విద్యార్థులు అడ్మిషన్లు కూడా తగ్గుతున్నాయని వారి కోసం ప్రత్యేక బస్సులు నడపాలని డిమాండు చేశారు. పాఠశాల విద్యార్థుల లాగే, కళాశాల విద్యార్థులకు, సైతం నోటు పుస్తకాలు కాస్మెటిక్ చార్జీలు తదితర సౌకర్యాలు అందజేయాలని డిమాండు చేశారు. బిసి వసతి గృహాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో కాకుండా ఆఫ్‌లైన్ లోనే దరఖాస్తులు తీసుకుని, దరఖాస్తు చేసుకున్న ప్రతి విద్యార్థికి సీటు కేటాయించాలని డిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పరుశురాం, అనిల్ కుమార్, వినోద్‌కుమార్, విద్యార్థులు మహేశ్, రాజేశ్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

బిసీ వెల్ఫేర్ అధికారి శ్వేతా ప్రియదర్శినికి వినతిపత్రం ఇస్తున్న ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘం నాయకులు

సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలి

ఆత్మకూర్ జూన్ 28 ప్రభాతవార్త : దేశవ్యాప్తంగా కలకలం రేపిన నీట్ పరీక్ష లీకేజీ కి సంబంధించి కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సుప్రీంకోర్టు జడ్జితో విచారణ జరిపించాలని ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు బి.వెంకటేష్ డిమాండ్ చేశారు. నీట్ పేపర్ లీకేజీ నిందు తులను తక్షణమే అరెస్టు చేయాలంటూ శుక్రవారం రోజు మండల కేంద్రమైన ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల తరగతులను బహి ష్కరించి నిరసన ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా నిర్వహించిన నీట్ పరీక్షలో 67 మందికి ప్రథమ ర్యాంకు రావడం ఎలా సాధ్యమైందని ఆయన ప్రశ్నించారు. బీహార్లో 30 లక్షల రూపాయలకు నీట్ పేపర్ లీకేజీ జరిగిందంటూ స్పష్టంగా వార్తలు వస్తున్నప్పటికి దేశ ప్రధాని మౌనం వహించడం ఎంతవరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. దేశవ్యాప్తంగా వైద్య విద్యార్థుల జీవితాలతో చెలగాట మాడడమే కాకుండా ఆరోగ్యవంతమైన విషయంలో దేశ ప్రజలను అడ్డంగా దోచుకునేందుకు కేంద్ర ప్రభుత్వంలోని పెద్దలే ప్రయత్నాలు జరపడం సిగ్గుచేటని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం స్పందించి నీట్ పేపర్ నిందితులను తక్షణమే అరెస్టు చేయాలని అంతే కాకుండా నీట్ చైర్మన్ ప్రదీప్ కుమార్ జోషి తక్షణమే రాజీనామా చేసి నీట్ పేపర్ నిర్వహణ దేశంలోని ఆయా రాష్ట్రాలకు అప్పజెప్పాలని ఆయన విజ్ఞప్తి చేశారు. దేశ ప్రధాని ఇప్పటికైనా స్పందించి ప్రజలకు క్షమాపణ చెప్పాలని లేనిపక్షంలో పిడిఎస్‌యూ ఆధ్వర్యంలో నిరవధిక ఆందోళన కార్యక్ర మాలకు పూనుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్‌యూ నాయకులు వర్షిని, మౌనిక, హర్షిత, అఖిల్,సంజయ్, జోషి తదితరులతో పాటుగా పలువురు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

నీట్ పేపర్ లీకేజీ నిందితులను అరెస్టు చేయాలంటూ నిరసన ప్రదర్శన

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి : జిల్లా స్పెషల్ అధికారి

ఆత్మకూర్,జూన్28 ప్రభాతవార్త: ప్రస్తుత వర్షాకాల సీజన్లో అంటువ్యాధులు ప్రభలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ ప్రత్యేక అధికారి చంద్రశేఖర్ రాజు విజ్ఞప్తి చేశారు. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలోని తొమ్మిదవ వార్డులోపరిసరాలనుపరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. అనంతరం పట్టణంలోని ప్రభుత్వ సివిల్ ఆసుపత్రిలో పరిసరాలను పరిశీలించి చెత్తచెదారం లేకుండా ఆసుపత్రికి వచ్చే రోగులకు అన్ని రకాల సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి పరిసర ఆవరణలో మురికి కంపుగా ఉన్నటువంటి ప్రదేశాలను పరిశీలించి ఆసుపత్రి సిబ్బందిపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆసుపత్రి పరిసర ఆవరణలోనే పరిశుభ్రంగా ఉంచకపోతే ఆసుపత్రికి వచ్చే రోగులకు అదనంగా రోగాల బారిన పడి ప్రజలు తీవ్ర ఇక్కట్లకు గురి అవుతారని ఆయన సూచించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునేందుకు మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ చైర్ పర్సన్ ల సహకారంతో తక్షణమే చర్యలు చేపట్టాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ గాయత్రీ, రవికుమార్ యాదవ్, మున్సిపల్ కమిషనర్ నాగరాజు, వైస్ చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, వార్డు కౌన్సిలర్లు తబస్సుంబేగం , రామకృష్ణ తదితరులతో పాటుగా ఆశా వర్కర్లు ప్రభుత్వ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఆత్మకూరులోని ప్రభుత్వ ఆసుపత్రి పరిసరాలను పరిశీలిస్తున్న జిల్లా ప్రత్యేక అధికారి

వ్యవసాయ కూలీలకు సమగ్ర వేతన చట్టం అమలు చేయాలి

ఆత్మకూర్ జూన్ 28 ప్రభాతవార్త: రాష్ట్రవ్యాప్తంగా వ్యవసాయ కూలీలకు ప్రభుత్వం తక్షణమే సమగ్ర వేతన చట్టం రూపొందించి అమలు చేయాలని అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు శుక్రవారం రోజు ఆత్మకూరు పట్టణంలో వ్యవ సాయ కూలీలతో కలిసి ఆయన ఆత్మకూర్ తాసిల్దార్ రాజుకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి 12,000 చొప్పున జీవన భృతి చెల్లిస్తామని ఎన్నికల ముందు ఇచ్చిన హామీని తక్షణమే నిలబెట్టుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ కార్మికులకు ప్రతిరోజు 600 రూపాయల వేతనం చెల్లించే విధంగా చట్టాన్ని అమలు చేసి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. 50 సంవత్సరాలు దాటిన ప్రతి రైతుకు భీమా పథకాన్ని వర్తింపజేసి ప్రభుత్వమే భీమా రుసుము చెల్లించాలని వ్యవసాయ కూలీలకు ఇండ్ల స్థలాలు ఇప్పించడంతో పాటుగా ఇంటి నిర్మాణాలు చేపట్టి రైతులను ఆదుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రవ్యాప్తంగా అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వ్యవసాయ కూలీల కోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు స్టీఫెన్ వెంకటన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూరు తహసీల్దార్ రాజుకు వినతిపత్రం సమర్పిస్తున్న నాయకులు

కేంద్ర ప్రభుత్వం సింగరేణిని ప్రైవేటీకరణను విరమించుకోవాలి

అమరచింత జూన్ 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో ఉన్న సింగరేణిని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ ఆలోచనలను తక్షణమే కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని సిపిఎం జిల్లా నాయకులు ఆర్ఎన్ రమేష్, అజయ్ డిమాండ్ చేశారు. సింగరేణి ప్రైవేటీకరణ నిరసిస్తూ శుక్రవారం అమరచింత మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బస్టాండ్‌లో రాస్తారోక నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలో పేరుగాంచిన సింగరేణి సంస్థను బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తక్షణమే ప్రైవేటీకరణ చేయడానికి కేంద్ర ప్రభుత్వం ప్రయత్నిస్తుందని కేంద్ర ప్రభుత్వ విధానాలను తెలంగాణ రాష్ట్ర ప్రజలు కార్మిక వర్గం తీవ్రంగా వ్యతిరేకించాలని వారు పిలుపునిచ్చారు. అలాగే తెలంగాణ రాష్ట్రంలో బిజెపి పార్టీకి చెందిన కిషన్ రెడ్డి కేంద్ర బొగ్గు గనుల శాఖ సహాయ మంత్రిగా పనిచేస్తూ ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడే ప్రయత్నం చేయకుండా బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉంటూ సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయడానికి టెండర్లు పిలవడం సిగ్గుచేటని వారు అవహేళన చేశారు. లక్షలాది మందికి ఉద్యోగాలు ఉపాధి అవకాశాలు కల్పించే సింగరేణి సంస్థను కేంద్ర బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ పరం చేయడం వల్ల లక్షలాది ఉద్యోగాలు కోల్పోయే ప్రమా దం ఉందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సింగరేణి సంస్థను ప్రైవేటీకరణ చేయడానికి విరమించుకోవాలని లేనిచో కేంద్ర బిజెపి ప్రభుత్వా నికి వ్యతిరేకంగా ఉద్యమాలకి సిద్ధమవుతామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నరసింహ, విష్ణు, భాష, ఆటోరామ్, సాగర్, వెంకటేష్, అమీన్, రాము, తదితరులు పాల్గొన్నారు.

కోయిల్‌సాగర్‌లో పెగుతున్న నీటిమట్టం

దేవరకద్ర,జూన్ 28 ప్రభాతవార్త: జిల్లాలోని భారీ నీటిపారుదల ప్రాజెక్టు కోయిల్‌సాగర్‌లో నీటిమట్టం క్రమేపి పెరుగుతుంది.జూరాల నుండి కోయిల్ సాగర్‌కు రెండవ విడుత కృష్ణాజలాలు సరఫరా కొనసాగుతుంది.దీంతో ప్రాజెక్టులో నీటిమట్టం పెరుడగానికి ఆస్కారమేర్పడింది.ప్రాజెక్టులో శుక్రవారం సాయంత్రం నాటికి 14.5 ఫీట్లకు చేరింది. కోయిల్‌సాగర్ ప్రాజెక్టు పూర్తి నీటి నిల్వ స్థోమత 32.5 ఫీట్లు. ప్రాజెక్టులోకి కొత్త నీరు వచ్చి చేరుతుండటంలో కోయిల్‌సాగర్‌కు జలకళ వస్తుంది.

నేడు సింగిల్‌విండో మహా జనసభ

ఉప్పునుంతల,జూన్28 ప్రభాతవార్త: ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నేడు శనివారం మధ్యాహ్నం 2 గం.లకు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు అధ్యక్షతన అత్యవసర సర్వసభ్య సమావేశం (మహాజనసభ) నిర్వహిస్తున్నట్లు డిసిసిబి డైరెక్టర్, సింగిల్ విండో ఛైర్మన్ సత్తు భూపాల్‌రావు, సంఘ సీఈఓ రవిందర్‌రావు తెలిపారు. ఈ మహాజన సభకు అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ముఖ్య అతిథిగా హాజరవుతున్న సింగిల్‌విండో డైరెక్టర్లు, సంఘ సభ్యులు, అధికారులు విధిగా హాజరు కావాలని వారు కోరారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో వికలాంగుల సదరం క్యాంపులు

గద్వాల ప్రతినిధి జూన్ 28 ప్రభాతవార్త: వికలాంగులు అర్హత సర్టిఫికెట్స్ కొత్తవి, రెన్యువల్ పొందేందుకు జులై నెలలో నిర్దేశిత తేదిలలో గద్వాలలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సదరం క్యాంపులను నిర్వహిస్తున్నట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగరావు ఒక ప్రకటనలో తెలిపారు. జులై 2,19, 16,23,30వ తేదీలలో కంటి, మానసిక వికలత్వం ఉన్నవారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జులై 3,10,24,31వ తేదీలలో శారీరక వికలత్వం ఉన్న వారికి, జులై 5,12,19,26 వ తేదీలలో చెవిటి, మూగ వికలత్వం ఉన్న వారికి క్యాంపులు నిర్వహిస్తామని చెప్పారు. ఆయా తేదీలలో మీసేవ కేంద్రాల్లో సదరం స్లాట్ బుకింగ్ చేసుకున్న వారు వికలత్వ నిర్ధారణ పరీక్షలకురావాలని పేర్కొన్నారు. సదరం క్యాంపుకు హాజరైన వారికి పరీక్షలు చేసిన అనంతరం అదే రోజు సదరం ధ్రువపత్రం ఇవ్వనున్నట్లు వివరించారు.

క్రీడా పాఠశాలలకు విద్యార్థుల ఎంపిక

గద్వాల ప్రతినిధి, జూన్28 ప్రభాతవార్త: విద్యార్థి మానసిక శారీరక విద్యా అభివృద్ధికి క్రీడల పట్ల ఆసక్తి పెంచేందుకు క్రీడా పాఠశాలలో ఎంతో దోహదం చేస్తాయని జోగులాంబ గద్వాల జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి అన్నారు. శుక్రవారం గద్వాల పట్టణంలోని ఇండోర్ స్టేడియం గ్రౌండ్లో నాలుగో తరగతిలో క్రీడా పాఠశాలకు ప్రవేశానికి జిల్లా స్థాయి విద్యార్థులకు సామర్థ్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. జిల్లాలోని మండలాల నుంచి 125 మంది విద్యార్థులు హాజరు కాగా వీరికి సామర్థ్య పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మొదట క్రీడా పాఠశాల అవశ్యకత గురించి డివైస్ ఓ డాక్టర్‌బిఎస్ ఆనంద్ విద్యార్థులకు వివరించారు. జిల్లాలో ప్రతిభ కనబరిచిన చిన్నారులను ఎంపిక చేసి రాష్ట్రస్థాయిలో జరిగే సామర్థ్య పరీక్షలకు ఎంపిక చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రస్థాయిలో జరిగే సామర్థ్య పరీక్షల్లో ప్రతిభ చూపిన వారిని హైదరాబాదులోని హకీంపేట క్రీడా పాఠశాల కరీంనగర్, ఆదిలాబాద్ లోని క్రీడా పాఠశాలకు ఎంపిక చేస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌జిఎఫ్ జిల్లా కార్యదర్శి పి.జితేందర్, జిల్లా వ్యాయామ ఉపాధ్యాయసంఘం అధ్యక్షుడు కృష్ణయ్య, వ్యాయామ ఉపాధ్యాయ సంఘం అధ్యక్షుడు కృష్ణయ్య వ్యాయామ ఉపాధ్యాయులు, హైమావతి, నగేశ్, బాబు,బషీర్, బిసన్న,సతీష్ కుమార్,రజనీకాంత్,జగదీశ్, స్రవంతి, నిర్మల, స్వాతి,మోహన్, మురళి, రాజేంద్ర, రవి, అంజనేయులు ఉన్నారు.

వార్డులో పర్యటించిన మున్సిపల్ ఛైర్మన్

12వ వార్డులో పర్యటిస్తున్న మున్సిపల్ చైర్మన్ కేశవ్

గద్వాల ప్రతినిధి, జూన్28 ప్రతినిధి: మున్సిపల్ చైర్మన్ బీఎస్ కేశవ్ శుక్రవారం పర్యటిస్తూ వార్డు సమస్యల గురించి కాలనీ వాసులను అడిగి తెలుసుకున్నారు. మున్సిపల్ చైర్మన్ ఉదయం గద్వాల పట్టణం 12వ వార్డును మున్సిపల్ చైర్మన్ బి.యస్.కేశవ్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా వార్డులోని మురుగు కాలువలలో పూడికతీత పనులు వెంటనే చేపట్టాలన్నారు.సీసీ రోడ్లు విద్యుత్ స్తంభాలు, రోడ్డు మరమ్మత్తులు పనులు తదితర విషయాలపై కాలని వాసులతో చర్చించారు. మురుగు కాలువలలో చెత్తచెదారం ప్లాస్టిక్ కవర్లు వేయరాదని సూచించారు. విద్యుత్ స్తంభాలకు అనుకుని ఉన్న కంప చెట్లను వెంటనే తొలగించాలని ఆదేశించారు. వార్డులో ఎలాంటి సమస్యలు ఉన్న కౌన్సిలర్ మా దృష్

మున్సిపల్ కార్మికులను పర్మినెంట్ చేయాలి

మున్సిపల్ చైర్మన్, మున్సిపల్ కమిషనర్‌లకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

కల్వకుర్తి, జూన్28 ప్రభాతవార్త: మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం మున్సిపల్ కార్యాలయం వద్ద తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ అనుబంధం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా అధ్యక్షులు బి.ఆంజనేయులు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు జీవో నెం.60, జీవో నెం.63లో నిర్ణయించిన విధంగా కేటగిరల వారిగా వేతనాలు ఇవ్వాలని, ప్రస్తుతం పని చేస్తున్న కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్, ఎన్ఎమ్‌ఆర్ ఫిక్స్‌డ్‌పే కార్మికులను పర్మినెంట్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని మున్సిపల్ చైర్మన్ సత్యం, కమిషనర్ ఆశిత్‌కుమార్‌లకు వినతి పరతాలుఅందించారు. కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు పెద్దులు, శ్రీశైలం, శ్రీనివాసులు, రమేష్; శేఖర్, వెంకన్న, యాదగిరి, రాజు, బాలయ్య, సైదులు, లింగం కార్మికులు తదితరులు ఉన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ జీతాలు, పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

కలెక్టరేట్ ఏఓకు వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 28 ప్రభాతవార్త: జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన వర్కర్స్‌కు పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి మారేడు శివశంకర్ పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారం అందిస్తూ డ్రాప్ అవుట్ తగ్గించాలనే లక్ష్యంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలో 2001లో ప్రారంభించిన మధ్యాహ్న భోజన పథకం విజయవంతం కావడంలో కార్మికుల పాత్ర కీలకమని, వంట చేసే కార్మికులకు మాత్రం ప్రభుత్వాలు కనీస వేతనం చెల్లించకుండా రోజుకు రూ.33లు ఇస్తూ శ్రమ దోపిడి చేస్తుందన్నారు. మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలను చెల్లించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం కలెక్టరేట్ ఏఓ చంద్రశేఖర్‌కు వినతి పత్రం అందించారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు శ్రీనివాసులు, భోజన కార్మికులు నాగమ్మ, వరమ్మ, బాల తదితరులు ఉన్నారు.

పరిసరాల పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అవగాహన కల్పిస్తున్న ఎంపీడీఓ కోటేశ్వర్

పాన్‌గల్ జూన్ 28 ప్రభాతవార్త: పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకుంటేనే ప్రతి ఒక్కరూ సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఎంపీడీఓ కోటేశ్వర్ అన్నారు. ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పథకంలో భాగంగా మండల పరిధిలోని మహమ్మదాపూర్, కేతేపల్లి గ్రామాల్లో శుక్రవారం డ్రైడే కార్యక్రమంలో భాగంగా మండల ప్రాథమిక వైద్యాధికారి హరినాథ్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయూ గ్రామాల్లో పర్యటించి ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం మాట్లాడుతూ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రతి ఒక్కరు ఇంటితోపాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పి శ్రీకాంత్, హెల్త్ అసిస్టెంట్లు రామ్‌చందర్, సతీష్ ఏఎన్ఎం లు శ్రీలక్ష్మి, బుడ్డమ్మ, ఆశ అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన నాయకులు

పాన్‌గల్ జూన్28 ప్రభాతవార్త: మండల పరిధిలోని కొత్తపేట గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ గద్వాల రమేష్ (38) గుండెపోటుకు గురై శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. సమాచారం తెలుసుకున్న ఎంపీపీ మామిళ్ళపల్లి శ్రీధర్‌రెడ్డి, మాజీ ఎంపీపీ వెంకటేష్ నాయుడు, మాజీ జెడ్పిటీసీ రవికుమార్, తాజా మాజీ సర్పంచ్‌ల సంఘం మండల అధ్యక్షుడు సింగిరెడ్డి గోపాల్ రెడ్డి గ్రామానికి చెరుకోని మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామ అభివృద్ధి కోసం ఆయన చేసిన సేవలను ఈ సందర్భంగా వారు కొనియాడారు. ఆయన అకాల మృతి కుటుంబానికి గ్రామానికి తీరని లోటు అన్నారు. కుటుంబ సభ్యులు అధైర్య పడకుండ భగవంతుడు కుటుంబానికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు. పరామర్శించిన వారిలో తాజా మాజీ సర్పంచులు, ప్రజాప్రతినిధులు ,కాంగ్రెస్, టిఆర్ఎస్ నాయకులు, గ్రామస్తులు ఉన్నారు.

నెల రోజుల్లో అర్హులైన అందరికి డబుల్ బెడ్‌రూంలు పంపిణీ చేయాలి

కల్వకుర్తిటౌన్, జూన్ 28 ప్రభాతవార్త: పట్టణంలో గత ప్రభుత్వ పాలనలో నిర్మించిన డబుల్ బెడ్‌రూంలను శుక్రవారం పట్టణ బీజేపీ నాయకులు సందర్శించి డబుల్ బెడ్‌రూంల నాణ్యతను పరిశీలించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా నాయకులు గుర్రాల రాంభూపాల్‌రెడ్డి, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు దుర్గా ప్రసాద్‌లు మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులను వెంటనే కేటాయించాలని, నిజమైన లబ్ధిదారులను ఎంపిక చేసి ఇవ్వాలని, లేకపోతే పట్టణ బంద్‌కు పిలుపునిస్తామన్నారు. ప్రభుత్వ ప్రధానమంత్రి అవాస్ యోజన పథకం క్రింద నిర్మించిన డబుల్ బెడ్‌రూంలను రాష్ట్ర ప్రభుత్వం ఆలస్యం వల్ల అర్హులైన లబ్దిదారులకు కేటాయించలేకపోతుందని, పేదలు ఇంటిఅద్దెలు కట్టలేక ఇబ్బందులు పడుతున్నారని, వాళ్ల పరిస్థితి చూసి కూడా ప్రభుత్వం స్పందించడం లేదని, వచ్చే ఆగస్టు నెల లోపల డబుల్ లబ్దిదారులకు అప్పగించకపోతే ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు బోడ నర్సింహ్మ, జిల్లా ఉపాధ్యక్షులు నీరుకంటి రాఘవేందర్‌గౌడ, జిల్లా కార్యవర్గ సభ్యులు నరెడ్ల శేఖర్‌రెడ్డి, రవిగౌడ్, బావిదేవ్, విజయ్, గంగాధర్, చందు, నరేష్‌చారి, రాంరెడ్డి, నరేష్, చంద్రశేఖర్ తదితరులు ఉన్నారు.

డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలిస్తున్న బీజేపీ నాయకులు

ప్రజల మన్ననలు పొందుతున్న పథకాలు

◆కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి, జూన్ 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రాభివృద్ధి కాంక్షిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపడుతున్న ప్రభుత్వ పథకాలు ప్రజల చేత మన్ననలను పొందుతున్నాయని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. తెలంగాణ పథకాలుదేశం గర్వించేలా ఉన్నాయని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సుస్థిరమైన సమర్థపాలనను అన్ని వర్గాల ప్రజలు కీర్తిస్తున్నారని ఆయన కొనియాడారు. కల్వకుర్తి మండలం మార్చాల గ్రామానికి చెందిన నిరంజన్‌బేగం నిమ్స్ ఆసుపత్రిలో అనారోగ్యంతో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. విషయం తెలుసుకున్న కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి వెంటనే స్పందించి చికిత్స కొరకు రూ.4,50 లక్షల ఎల్ఓసీ చెక్కులను కుటుంబ సభ్యులు ఇర్ఫాన్ సిద్ధిక్‌కు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయ నిధి పేదలకు అండగా నిలుస్తుందన్నారు. పథకం అమలులో ప్రభుత్వ తీరును ఆయన కొనియాడారు. కష్టాలలో ఉన్న పేదలకు ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేస్తున్న ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

చేయాలని ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి నాయకులకు సూచించారు. కార్యక్రమంలో కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్, మైనార్టీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మొహమ్మద్ నిజామొద్దిన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు షాన్‌వాజ్‌ఖాన్, హరిదాసు, రేష్మ, సలావుద్దిన్, దున్న భాస్కర్, జలాల్, నాయకులు యాదయ్య, జంగయ్యగౌడ్, రవీందర్, పడకంటి వెంకటేష్, రమాకాంత్‌రెడ్డి, దున్న సురేష్,తదితరులు ఉన్నారు.

డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించిన ఏబీవీపీ నాయకులు

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్ 28 ప్రభాతవార్త: అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ) నాగర్‌కర్నూల్ జిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని డీఈఓ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా పాలమూరు విభాగ్ కన్వీనర్ నరేష్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై 15 రోజులు గడుస్తున్న కనీస మౌళిక వసతులు కూడా లేకపోవడం చాలా దురదృష్టకరమైన పరిస్థితి నెలకొందార్లు. విద్యార్థులకు ఇంకా పూర్తి స్థాయిలో పాఠ్య పుస్తకాలు, దుస్తులు అందలేదని, అంతే కాకుండా జిల్లాలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక వసతులు సరిగ్గా లేక విద్యార్థులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మండిపడ్డారు. అనేక పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు విద్యార్థులు చుదువుకునే ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు విద్యార్థులు నోచుకోవడం లేదని, ప్రభుత్వ పాఠశాలల్లో అటెండర్లు మరియు స్కావేంజర్లు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు 25శాతం సీట్లను కేటాయించాలని, ప్రభుత్వం సూచిస్తున్న ప్రభుత్వ నిబంధనలు తమకు పట్టనట్లు ప్రైవేటు పాఠశాలలు వ్యవహరిస్తున్నాయని

డీఈఓకు వినతి పత్రం అందజేస్తున్న ఏబీవీపీ నాయకులు

విమర్శించారు. డీఈఓ వెంటనే స్పందించి ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలోని సమస్యలు వెంటనే పరిష్కరించాలన్నారు. లేని పక్షంలో అచల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తుందన్నారు. జిల్లా విద్యాశాఖ అధికారులకు సమస్యలపై వినతి పత్రం అందించారు. డీఈఓ స్పందిస్తూ తప్పకుండా విద్యార్థులకు సమస్యలు లేకుండా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో జిల్లాకన్వీనర్ శివశంకర్‌గౌడ్,నాయకులుకార్తీక్, శంతన్, వెంకటేష్, శిరీష, స్వాతి, శివ, అనిల్, హరీష్, నితీష్, విజయ్ తదితరులు ఉన్నారు.

నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు

ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి

పిడియాట్రిక్ కార్డియాలజీ శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్సీ

బిజినేపల్లి,జూన్ 28 ప్రభాతవార్త: నిరుపేదలకు మెరుగైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్‌రెడ్డి అన్నారు. జిల్లా వైద్యారోగ్యశాఖ ఆధ్వర్యంలో పాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శాస్త్రీయ బాల స్వాస్థ్య కార్యక్రమంలో భాగంగా అపోలో ఆసుపత్రి వైద్యుల సహకారంతో ఏర్పాటు చేసిన పిడియాట్రిక్ కార్డియాలజీ శిబిరాన్ని ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉచితంగా గుండె సంబంధిత పరీక్షలు నిర్వ హించి అవసరమైనవారికి ఆపరేషన్లు నిర్వహించడం అభినందనీయమ న్నారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో

కరపత్రాలను విడుదల చేస్తున్న ఎమ్మెల్సీ

చేపడుతున్న కార్యక్రమాల అమలు పనితీరును అభినందించారు. జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారి డా. కె.సుధాకర్‌లాల్ రాష్ట్రీయ బాల స్వస్థ్యా కార్యక్రమం అమలు తీరును, అంగన్‌వాడి సెంటర్లు పాఠశాలల్లో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి అన్ని రకాల ఆరోగ్య పరీక్షలు చేయిస్తూ అవసరమైన వారికి ఉచితంగా శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్ర మంలో భేటీ బచావో భేటా పడావో పై ప్రత్యేక అవగాహన కార్యక్రమ కరపత్రాన్ని ఆవిష్కరించి, ఆడపిల్లలను చదివిద్దాం ఆడపిల్లలను రక్షిద్దామని సూచించారు. కార్యక్రమంలో జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డా.రవికుమార్ నాయక్, వైద్య అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

మన్ననలు పొందిన ప్రతి ఒక్కరికి ఎల్లప్పుడు గుర్తింపు ఉంటుంది

ఉప్పునుంతల,జూన్ 28 ప్రభాతవార్త: ఆయనొక పాఠశాల ఉపాధ్యాయేడు కాదు, సంఘాలు వేరైనా ఉపాధ్యాయ సంఘాలలో మంచి పేరు ప్రఖ్యాతలు పొంది, అందరి మన్ననలు పొందిన ఆదర్శమూర్తికి ఘనంగా పదవి విరమణ వీడ్కోలు పలికారు. గ్రామాలలోనే కాదు, నియోజకవర్గం నుంచి జిల్లాస్థాయి వరకు అందరివాడు అనిపించుకున్న మహనీయుని పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరుపుకున్నారు. శుక్రవారం అచ్చంపేట పట్టణంలో ఎసీఆర్ గార్డెన్‌లో నడింపల్లిలో పని చేస్తున్న ఎస్‌టియు టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ళ సుదర్శన్ పదవి విరమణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఆత్మీయులు, విద్యార్థులు, ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, ఉపాధ్యాయ సంఘాల జిల్లా నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని మామిళ్ల సుదర్శన్ కుటుంబ సభ్యులను శాలువాలతో ఘనంగాసన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అధ్యక్షులు మాడుగుల పర్వత్‌రెడ్డి, ఆర్‌టిసి గోల్కొండ రీజియన్ మాజీ ఛైర్మన్ పోకల మనోహర్, జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘ అధ్య క్షుడు ఉప్పునుంతల కాంప్లెక్స్ హెచ్ఎం జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి, మండల విద్యాధికారి రామారావు, మేధావుల సంఘం నాయకులు పి. వెంకటేశ్వర్‌శర్మ, మున్సిపల్ మాజీ ఛైర్మన్ కేతావత్ తులసీరాం, మాజీ జడ్పీటిసి కసిరెడ్డి రామకృష్ణారెడ్డి, రాష్ట్ర బిజెపి కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, పిఆర్‌టి

ఎస్‌టియు జిల్లా ప్రధాన కార్యదర్శి మామిళ్ల సుదర్శన్ కుటుంబ సభ్యులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు

యు జిల్లా అధ్యక్షులు సూర్య శ్రీనివాస్‌గౌడ్, పిఆర్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎస్. బిచ్చనాయక్, ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కొత్త శ్రీధర్‌రావు, ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకలసతీష్, పిఆర్‌టియు నాయకులు శ్యాంసుందర్‌గౌడ్, ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర ఆర్థికసంఘం సభ్యులు సత్యనారాయణ, యుటిఎఫ్ టిఎస్ జిల్లా అధ్యక్షులు కృష్ణ,తపస్ జిల్లా అధ్యక్షులు దెంది రాజారెడ్డి, ఎస్‌టియు టిఎస్ రాష్ట్ర కార్యదర్శి లక్ష్మారావు,అన్ని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు, ప్రజా ప్రజా ప్రతినిధులు, నియోజకవర్గంలోని అన్ని పాఠశాలల ఉపాధ్యాయులు, మహిళాఉపాధ్యాయురాలు,కుటుంబ సభ్యులుఅధిక సంఖ్యలో పాల్గొన్నారు.

నేడు నల్లమల వాసికి గౌరవ డాక్టరేట్ ప్రదానం

డాక్టరేట్ అందుకుంటున్న యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి

ఉప్పునుంతల,జూన్ 28 ప్రభాతవార్త: మండల కేంద్రానికి చెందిన కొత్త చిన్న జంగిరెడ్డికి సామాజిక సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా నేడు శనివారం తమిళనాడు రాష్ట్రంలోని ఏషియన్ ఇంటర్నేషనల్ కల్చరల్ రీసెర్చ్ యూనివర్సిటీ వారు గౌరవ డాక్టరేట్‌ను ప్రధానం చేయనున్నట్లు అవార్డు గ్రహీత కొత్త చిన్న జంగిరెడ్డి తెలిపారు. అదేవిధంగా నియోజకవర్గంలోని బల్మూరు మండల పరిధిలో పోలిశెట్టిపల్లి గ్రామానికి చెందిన ఆకారపు పరమేష్‌కు ఈ అవార్డుకు ఎంపికైనట్లు యూనివర్సిటీ నుంచి సందేశ పత్రం అందినట్లు తెలిపారు. ఈ కార్యక్రమం తమిళ నాడు రాష్ట్రంలోని హోసూరులోగౌరవ డ్టారేట్ అవార్డు అందుకుంటు న్నట్లు వారు తెలిపారు. మండల కేంద్రమైన ఉప్పునుంతల యశోద ఫంక్షన్ హాల్ ప్రొప్రైటర్ కొత్త చిన్నజంగిరెడ్డి గ్రామంలో అనేక సామా జిక, ఆర్థిక సహకారాలు అందించడంతో పాటు గ్రామంలో ఎటువంటి కార్యక్రమాలు జరిగినా ముందుండి సేవాభావంతో అనేక సేవా కార్య క్రమాలు చేపట్టడంతో ఇటీవల రాష్ట్రస్థాయిలో అవార్డు అందుకున్నారు. నేడు డాక్టరేట్ అందుకోవడంతో మండల ప్రజలతో పాటు నియోజకవర్గ ప్రజలు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

కనిమెట్టలో కాళిమాత పూజలు

కొత్తకోట జూన్ 28 ప్రభాతవార్త: కొత్తకోట మండల కనిమెట్ట గ్రామంలో శుక్రవారం ఆరాధ్య దేవత కాళీమాత పూజలో ఎంపీపీ గుంత మౌనిక దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సులు ఎప్పుడూ కనిమెట్ట గ్రామ ప్రజల మీద ఉండి చల్లంగా చూడాలని పాడిపంటలు బాగా పండాలని అమ్మవారిని కోరుకుంటున్న ఎంపీపీ గుంత మౌనిక ,మల్లేష్ తెలిపారు. ఈ పూజలో గ్రామ పార్టీ అధ్యక్షుడురామచంద్ర యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి బాలరాజ్, వార్డ్ నెంబర్ మంద బాబు, మందసు రేందర్, ప్రభాకర్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, వాకిటి కొల్లంపల్లి, నరుకుల రమేష్, హనుమంతు,దూత మణికుమార్, మంద అరుణ్ కుమార్, గడుగుల బాలరాజ్, తిప్పారెడ్డి, జమ్ములన్న,బాలరాజు, యాదవ్, షాపురం చంద్రయుడు,దూతదాసు,భరత్‌కుమార్ పెద్దలు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

బాధిత కుటుంబాన్ని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

అడ్డాకుల, జూన్ 28 ప్రభాతవార్త: మండలంలోని పొన్నకల్ గ్రామానికి చెందిన మండల ఎంపిపి నాగార్జునరెడ్డి తండ్రి వెంకటరామిరెడ్డి ఈనెల 22న మరణించిన విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఎంపిపి నాగార్జునరెడ్డి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు. అదేవిధంగా శాఖాపూర్ గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ కార్యకర్త సత్యరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అదేవిధంగా రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న డ్రైవర్ పట్నం సాయిరాం పరామర్శించి ధైర్యంకల్పించారు.ఈకార్యక్రమంలో జడ్పీటిసి నల్లమద్ది రాజశేఖర్‌రెడ్డి,మండల పార్టీఅధ్యక్షులు తోకలశ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ గోదజయన్నగౌడ్,మాజీకో ఆప్షన్‌మహమూద్,మాజీ సర్పంచ్ విజయ కుమార్‌రెడ్డి, కల్పన, కావలి నాగరాజు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అందని మిషన్ భగీరథ నీరు

తాగునీటి కోసం రోడ్డుపై ఖాళీ బిందెలతో మహిళలు

మక్తల్ టౌన్,జూన్28 ప్రభాతవార్త : పట్టణంలో ఎల్లమ్మ కుంట సుందర్‌నగర్ కాలనీ వద్ద మిషన్ భగీరథ నీరు త్రాగడానికి అందడం లేదు. ఈ ప్రాంతంలో ఉన్న వారంతా త్రాగడానికి రెండు లేదా మూడు బిందెలు మాత్రమే తీసుకెళ్లి తాగుతున్నారు. మిషన్ భగీరథ నీరు ప్రారంభమై ఏళ్లు గడుస్తున్నా పైపులు నల్లాలు బిగించినా కానీ నేటికి నీరు మాత్రం అందకుండా పోయింది. సుందర్‌నగర్ కాలనీ వాసులు ఎన్నిసార్లు విన్నవించుకున్నా అధికారులు పట్టించు కోవడం లేదని వాపోతున్నారు. కూతవేటు దూరంలో ఉన్న రోడ్డు దగ్గర వచ్చిన నల్లాల దగ్గరికివచ్చి బిందెలు వరుసలో పెట్టి ఇంటికి వెళ్తున్నారు. ఇప్పటి వరకు నల్లాలు బిగించి సంవత్సరాలు గడుస్తున్నా చుక్కనీరు రాలేదని మహిళలు వాపోతున్నారు. నామ మాత్రంగా నల్లాలు బిగించి చేతులు దులుపుకున్నారని కాలనీ వాసులు తెలుపుతున్నారు.

పివికి హరిత నివాళి

మొక్కనాటి నీళ్లు పోస్తున్న ప్రిన్సిపల్ అప్పియ చిన్నమ్మ

జడ్చర్ల,జూన్ 28 ప్రభాతవార్త: జడ్చర్ల లోని డా.బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ, పిజి కళాశాలలోని తెలంగాణ బొటానికల్ గార్డెన్‌లో దివంగత తొలి తెలుగు భారత ప్రధానమంత్రి కీ.శే. పి.వి. నరసింహారావు జయంతిని మొక్కలు నాటి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ఆ.అప్పియ చిన్నమ్మ మాట్లాడుతూ పి.వి. నరసింహారావు భారతదేశ 9వ ప్రధానమంత్రిగా పని చేశారని ఆ సమయంలో దేశ ఆర్థిక స్థితిని గాడిలో ఉంచేందుకు అనేక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్న గుండె ధైర్యం గల మనిషి అని అభివర్ణించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రిగానే కాకుండా కేంద్రంలో అనేక మంత్రి పదవులు చేపట్టి ఆ పదవులకే వన్నె తెచ్చినఘనుడు అని కీర్తించారు. అంతటి మహానుభావుని జయంతి సందర్భంగా గార్డెన్‌లో 10 మొక్కలు నాటి ఆయనకు హరిత నివాళులు అర్పించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఆయన జీవితం నేటి రాజకీయ నాయకులకు ఎందరికో స్ఫూర్తిని స్తుందని కళాశాల వైస్ ప్రిన్సిపల్‌శ్రీనివాసులుకొనియాడారు. ఈ కార్యక్రమం లోగార్డెన్ సమన్వయకర్త డా.సదాశివయ్య,వాలంటీర్‌రాహుల్ పాల్గొన్నారు.

ఆర్థిక సంస్కరణలకు ఆద్యుడు పీవీ

పీవీ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్28 ప్రభాతవార్త: దేశంలో ఆర్థిక సంస్కరణలకు శ్రీకారం చుట్టిన ఘనత మాజీ ప్రధానమంత్రి పివి నరసింహారావుకే దక్కిందని డిసిసి మీడియా సెల్ కన్వీనర్ సిజె బెనహర్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పివి జయంతి జరుపుకున్నారు. పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బెనహర్ మాట్లాడుతూ తాను నమ్మిన సిద్ధాంతం కోసం ఎన్ని ఇబ్బందులు ఎదురైనా ఓర్చుకున్నారని అన్నారు. బహుభాష కోవిదుడైన పీవీ నరసింహారావు ప్రపంచ స్థాయి నాయకుల్లో చెప్పుకోదగ్గ వారని అన్నారు. పీవీ ప్రవేశపెట్టిన ఆర్థిక సంస్కరణల ఫలితాలు ప్రస్తుతం దేశ ప్రగతికి కీలకంగా మారాయని గుర్తు చేశారు. కార్యక్రమంలో నాయకులు ఫహిం, ఏర్పుల నాగరాజు, ఎండి తాహెర్, కృష్ణయ్య, అజీజ్ పాల్గొన్నారు.

పీవీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న దృశ్యం

మక్తల్,జూన్ 28 ప్రభాతవార్త: మాజీ ప్రధానమంత్రి, భారతరత్న పివి నరసింహారావు జయంతి సందర్భంగా శుక్రవారం మక్తల్‌లో కాంగ్రెస్ ఆధ్వర్యంలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రధానిగా భారత దేశానికి చేసిన సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బి. చంక్రాంత్‌గౌడ్, బి. గణేష్‌కుమార్, కట్ట సురేష్ కుమార్‌గుప్తా,గొల్లపల్లి నారాయణ, ఎ.రవికుమార్, కట్ట వెంకటేష్, మందుల నరెందర్,బోయ వెంకటేష్, కన్సీనాగేందర్, కావలి తాయప్ప, అనుగొండ మాజీ సర్పంచ్ గడ్డం రమేష్, హనుమంతు, మాలికట్టే రాములు, శ్రీను,కావలిరాజేందర్,చందాపురంవెంకటరాములు, చందాపురం రాములు,అఫ్రోజ్, మొగులప్ప,నర్సింలు, వర్కూర్ మొగులప్ప పాల్గొన్నారు.

వెల్దండ, జూన్ 28 ప్రభాతవార్త: ఆర్థిక సంస్కరణలతో దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన దార్శనికుడు, బహుభాష కోవిధుడు మాజీ ప్రధాని పీ.వీ.నర్సింహ

ప్రజలకు సేవ చేయడం అదృష్టంగా భావించాలి

పెద్దమందడి జూన్28 ప్రభాతవార్త: ప్రజలకు సేవ చేయడం ప్రజాప్రతినిధులు ఒక అదృష్టంగా భావించాలని , గ్రామాలు, పట్టణాలలో వారి పదవి కాలంలో చేపట్టిన అభివృద్ధే శాశ్వతంగా నిలిచిపోతుందని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి అన్నారు. శుక్రవారం పెద్దమందడి మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ అధ్యక్షతన నిర్వహించారు. అంతకంటే ముందు మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం మండల ఎంపీపీ, జడ్పీటీసీ, ఎంపీటీసీలకు చివరి మండల సర్వసభ్యసమావేశం కావడంతో ఎమ్మెల్యే మేఘారెడ్డి వారిని ఘనంగా శాలువా, పూలమాలతో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామాలలో నిత్యం ప్రజా సేవకు అంకితమైన ప్రజాప్రతినిధులు పదవితో సంబంధం లేకుండా నిరంతరం ప్రజలతో మమేకమై వారి సమస్యలను తమ సమస్యలుగా భావించి అభివృద్ధిలో భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. పార్టీలకు, కుల, మతాలకు అతీతంగా అభివృద్ధి చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ రఘుపతిరెడ్డి, ఎంపీడీఓ వీఎస్ సద్గుణ, ఇంచార్జీ తహసిల్దార్ చక్రపాణి,సింగిల్‌విండో అధ్యక్షులు విష్ణువర్ధన్‌రెడ్డి పాల్గొన్నారు.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ తనిఖీలు

మహబూబ్‌నగర్ బ్యూరో,జూన్ 28 ప్రభాతవార్త: మహబూబ్‌నగర్ పట్టణంలో టిఫిన్ సెంటర్స్, మెస్ హాల్స్, రెస్టారెంట్స్‌లను ఫుడ్ ఇన్‌స్పెక్టర్ మనోజ్ శుక్రవారం తనిఖీ చేశారు. తనిఖీలలో నాణ్యత ఉందా లేదా పరీక్షించేందుకు చికెన్ బిర్యానీ శాంపిల్స్‌ని స్వీకరించారు. ఈ శాంపిల్స్‌ను స్టేట్ ఫుడ్ లాబరేటరికి పంపించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఇందులో నాసిరకమైనట్లు తేలితే క్రిమినల్ కేసులు రిజిస్టర్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. అలాగే సింథటిక్ కలర్స్ ఏమి కూడా వాడకూడదని హెచ్చరించారు.

కాంగ్రెస్ హయాంలోనే సాగునీటికి అధిక ప్రాధాన్యత

ఉప్పునుంతల,జూన్ 28 ప్రభాతవార్త: సాగు, తాగునీటి వనరులు కల్పించే సౌకర్యం కాంగ్రెస్‌కు సాధ్యమని అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. శుక్రవారం నల్లగొండ జిల్లా డిండి (గుండ్లపల్లి) చెరువు నుంచి ఉప్పునుంతల మండలంలోని లత్తిపూర్, గువ్వలోనిపల్లి, పెనిమిళ్ల గ్రామాలకు అందించే సాగునీరుకు ఎమ్మెల్యే చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా డిండి ప్రాజెక్టు కుడి కాలువ నుండి తమ గ్రామాలకు సాగునీరు అందించేందుకు ఎమ్మెల్యే చేసిన కృషి అభినందనీయమని ఆయా గ్రామాల ప్రజలు, రైతులు ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమంలో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణతోపాటుజడ్పీటిసి అనంత ప్రతాపరెడ్డి,అచ్చంపేట జడ్పీటిసి మంత్రి నాయక్, ఇరిగేషన్ ఇఇ శ్రీధర్‌రావు, డిఇ శ్రీనివాస్, ఎఇ ఫయాజ్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్ట అనంతరెడ్డి, మండల బిసి సెల్ యూత్ కాంగ్రెస్ ఇంఛార్జి శేఖర్‌గౌడ్,వివిధగ్రామాల రైతులు,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు. కట్టమైసమ్మ వద్ద ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక పూజలు చేశారు.

ప్రజా సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్‌కి వినతి

వీపనగండ్ల జూన్ 28 ప్రభాతవార్త: సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్ సిపిఎం వీపనగండ్ల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో వీపనగండ్ల గ్రామానికి వచ్చిన కలెక్టర్ ఆదర్శ్ సురభి కి మండల కేంద్రంలో ఉన్నా ప్రజా సమస్యలపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ తో సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్ మాట్లాడుతూ గ్రామంలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు, విధిలైట్లు వెలగడం లేదని, ప్రభుత్వ స్కూల్లో టీచర్స్ లేక విద్యార్థులు ఆందోళనలో గురవుతున్నారని, వెంటనే టీచర్స్ ను నియమించాలని, ప్రభుత్వ హాస్పిటల్స్‌లో సరైనడాక్టర్స్,సిబ్బంది లేకరోగులు ఇబ్బందులు గురవుతున్నారని, మీరు స్పందించి డాక్టర్స్, సిబ్బందిని నియమించాలని కోరారు. గోపాల్ దీన్నె గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని, రుణమాఫీ లీస్టులో బ్యాంకుకి ఇచ్చి, వానకాలం సీజన్ ప్రారంభమైనందున రైతులకు కొత్త రుణాలు ఇవ్వాలని వారు కోరారు. కలెక్టర్ మాట్లాడుతూ సమస్యలపై ప్రభుత్వంతో మాట్లాడి పరిష్కరిస్తామని వారన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు ఆశన్న, ఈశ్వర్, శ్రీనివాసులు, రాముడు వీపనగండ్ల ప్రజలు పాల్గొన్నారు.

పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

అమరచింత జూన్ 28 ప్రభాతవార్త: పరిశుభ్రంగా పాటించడం వలనే సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని మున్సిపల్ చైర్ పర్సన్, మంగమ్మ నాగభూషణం గౌడ్ అన్నారు. శుక్రవారం అమరచింత మున్సిపల్ కేంద్రంలోని రెండో వార్డులో డ్రైడే కార్యక్రమంలో భాంగంగా తండాలో మురికి కాలువలను మున్సిపల్ సిబ్బంది శుభ్రపరిచారు. వర్షాకాలంలో సీజన్ వ్యాధులు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగా తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే ఇండ్లలో నీటి నిలవలను ఉంచకుండా పారదోలాలని ఆమె అన్నారు. మురుగు కాలువల వల్ల దోమల,ఈగలు మలేరియా, టైఫాయిడ్ జ్వరాలు వ్యాపించకుండా ముందు జాగ్రత్తగాబ్లీచింగ్ పౌడర్‌తో శుభ్రపరచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, ఆశా కార్యకర్తలు, ఆర్సీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థిని అభినందించిన మాజీ ఎమ్మెల్యే

కొత్తకోట జూన్28 ప్రభాతవార్త: కొత్తకోట మండలం రామకృష్ణాపురం గ్రామానికి చెందిన సీనియర్ కార్యకర్త వహీద్ కుమారుడు ఈసెట్ లో స్టేట్ 21 వ ర్యాంక్ ని పొంది పాలమూరు యూనివర్సిటీలో సీటు సంపాదించిన సందర్భంగా దేవరకద్ర మాజీ శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అభినందించారు. ముందుగా శాలువా కప్పి శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు తినిపించారు. మంచి చదువులు చదువుకొని గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. మీకు ఎప్పుడు ఎఅవసరం ఉన్న సాయం చేయడానికి నేను ఉన్నానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, అయ్యన్న, వెంకటేశ్వర్ రెడ్డి, వసీమ్,శ్రీనుజీ,శాంతిరాజ్, వికాస్, మహేష్, చింటూ తదితరులు పాల్గొన్నారు.

బీచుపల్లి పుష్కరఘాట్
పార్కింగ్ వేలం 5 లక్షల 65 వేల రూపాయలు

ఇటిక్యాల,జూన్28 ప్రభాతవార్త: మండల పరిధిలోని బీచుపల్లి పుణ్యక్షేత్రంలోని కోదండ రామాలయం నుండి పుష్కరఘాట్ ప్రదేశం వరకు కార్లు, ఇతర వాహనాల పార్కింగ్ కోసం శుక్రవారం బీచుపల్లి పంచాయతీ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శి రామన్‌గౌడ్ ఆధ్వర్యంలో పార్కింగ్ వేలంపాటు నిర్వహించారు. ఈ వేలంలో 29 మంది ఆసక్తి ఉన్నవారు పాల్గొనగా అదే ప్రాంతానికి చెందిన అనిల్‌శర్మ 5లక్షల 65వేల రూపాయలకు వాహనాల పార్కింగ్ వేలం దక్కించుకున్నట్లు పంచాయతీ కార్యదర్శి రామన్‌గౌడ్ తెలిపారు. గత ఏడాది 3 లక్షల 71 వేల రూపాయలకు పార్కింగ్ వేలం దక్కించుకోగా నేడు జరిగిన వేలం 5 లక్షల65 వేల రూపాయలకు వేలం పోగా గత ఏడాది కంటే అదనంగా 2 లక్షల 30 వేల రూపాయలు గ్రామ పంచాయతీకి ఆదాయం లభించినట్లు కార్యదర్శి తెలిపారు.అలాగే బీచుపల్లి కృష్ణానది పుష్కరఘాట్ ప్రదేశం పార్కింగ్ స్థలం కోసం 29మంది ఆసక్తి గలవారు వేలం పాటలో పాల్గొనేందుకు 10 వేల రూపాయలు చెల్లించి పాల్గొనగా వేలంపాట రానివారికి తిరిగి 10 వేల రూపాయలు చెల్లించినట్లు కార్యదర్శి వివరించారు. అంతేకాక నియమ నిబంధనల ప్రకారం 29 మంది వేలంపాట నుండి బయటకు వెళ్లి లోపలికి వచ్చినట్లయితే అలాంటి వారు వేలం పాటలో పాల్గొనే అర్హత కోల్పోతారని నిబంధనల మేరకే వేలంపాట నిర్వహిస్తామని ఆదేశాలు జారీ చేయగా 29 మంది వేలం పాటలో పాల్గొనే ఆసక్తి గలవారు నిబంధనల ప్రకారం ఎవరు బయటకు వెళ్లకుండా లోపలే ఉండి వేలంపాటలోపాల్గొన్నట్లుబీచుపల్లి పంచాయతీ కార్యదర్శి రామన్‌గౌడ్ తెలిపారు.

పోలీస్ స్టేషన్‌లను తనీఖీ చేసిన ఎస్పీ

గద్వాల ప్రతినిధి 28,ప్రభాతవార్త: ధరూర్,కేటి దొడ్డి గట్టు పోలీస్ స్టేషన్ లను జిల్లా ఎస్పీ టి శ్రీనివాసరావు శుక్రవారం సందర్శించారు.విజిటింగ్ లో భాగంగా జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు ధరూర్ కేటి దొడ్డి గట్టు పోలీస్ స్టేషన్ లను సందర్శించి స్టేషన్‌ల పరిసరాలను సిబ్బంది నిర్వహించే విధులను పరిశీలించారు.అందులో భాగంగానే స్టేషన్‌ల పరిసరాలను పరిశీ లించారు స్టేషన్‌లో భాగంగా ఎవరి పరిధిలోని వారు వారికి కేటాయించిన ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు. సిబ్బందితో మాట్లాడుతూ ఆయా పోలీస్ స్టేషన్ లకు రోజుకు ఎన్ని ఫిర్యాదులు వస్తున్నాయి ,ఎన్నీ కేసులు నమోదు అవుతు న్నాయి తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదు దారునితో గౌరవంతో మెలుగుతూ సింప తితో మాట్లాడాలని అన్నారు .ఏ స్థాయిలో ఉన్న వారు ఆయన అందరిని సమా నంగా చూడాలని ఆదేశించారు.బాధితుడు పోలీస్ స్టేషన్‌కు వాసై న్యాయం జరుగుతుందని నమ్మకం ప్రజలకు కల్గించాలని ఆదిశగా సిబ్బంది ,అధికారులు బాధ్యతాతో విధులు నిర్వహించాలని అన్నారు సిబ్బంది అధికారులు గ్రామాలను సందర్శించి గ్రామాలలో ప్రస్తుత పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకోవాలని ,గ్రామస్థులతో సత్సంబంధాలన మెరుగుపరుకోవడం ద్వారా నేరాలకు సంబంధించి సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలని అన్నారు .జులై నుండి అమల్లోకి వచ్చే కొత్త క్రిమినల్ చట్టాల పై ప్రతి ఒక్కరు పూర్తి అవగాహన పెంచుకోవాలని సిబ్బందికి సూచించారు.ఈ సందర్శనలో ఆయా పోలీస్ స్టేషన్ ల సిబ్బంది పాల్గొన్నారు .

ప్రజల గుండెల్లో మర్రి పేరు చెరపలేరు..

- మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి - ఉమ్మడి స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్.నవీన్‌కుమార్‌రెడ్డికి ఆత్మీయ సన్మానం

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జూన్28 ప్రభాతవార్త: నియోజకవర్గంలో బోర్డులపై, గోడలపై పేర్లు తొలగించినంత మాత్రన...చరిత్రను మార్చలేరని, నేను చేసిన విధంగా మీరు నియోజకవర్గంలో అభివృద్ధి చేసి చూపించాలని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సవాల్ విసిరారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని వైభవ్ గార్డెన్స్‌లో ఇటీవల ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా స్థానిక సంస్థల ఉప ఎన్నికల్లో విజయం సాధించిన నవీన్‌రెడ్డికి ఆత్మీయ సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో ఇటీవల జరిగిన పరిణామాలపై స్పందించారు. తన ట్రస్ట్, కంపెనీ ఆధ్వర్యంలో నిర్మించిన పాఠశాలలపై రాజకీయం చేయడాన్ని ఆయన ఖండించారు. పాఠశాలల బోర్డులపై, గోడలపై తన పేరును తొలగించగలరు కానీ ప్రజల గుండెల్లో మాత్రం తన పేరును చెరపలేరన్నారు. ఏదో ఉద్ధరిస్తారని ప్రజలు ఓట్లేసి గెలిపిస్తే... ఎలాంటి అభివృద్ధి పనులు చేయకుండా ప్రతి పక్ష నాయకులపై చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టడం మీ అవివేకానికి నిదర్శనమన్నారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకొనని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆర్ఎస్.ప్రవీణ్‌కుమార్ మాట్లాడుతూ రాష్ట్రంలో శాంతిభద్రతలు ఆందోళనకరంగా ఉన్నాయని, నాగర్‌కర్నూల్ జిల్లాలో మరిదారుణంగా ఉన్నాయన్నారు. కళాశాలకు వెళ్లి ఒక పోటో తీసుకొని వచ్చిన మర్రి జనార్ధన్‌రెడ్డి పీఏ నర్సింహ్మపై కక్ష్య సాధింపు చర్య చేపట్టారని, శ్రీధర్‌రెడ్డి హత్య కేసులో ఎలాంటి పురోగతి లేదని, దాడులు జరుగుతున్న ఎలాంటి స్పందన లేదన్నారు. ఒక పార్టీలో ఉండి వేరే పార్టీకి పనిచేయవద్దన్నారు. గత ఎన్నికల్లో ఈ పరిస్థితి వల్లే బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడం జరిగిందన్నారు. భవిష్యత్తులో కాంగ్రెస్‌పార్టీకి కూడా ఇలాంటి పరిస్థితే ఎదురవుతుందన్నారు. అనంతరం ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి పలువురు బీఆర్ఎస్ నాయకులు శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చాలు అందించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డిని సన్మానిస్తున్న మర్రి జనార్ధన్‌రెడ్డి

సమాజంలో ఉపాధ్యాయ వృత్తి విలువైనది

పదవి విరమణ సన్మాన సభలో ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత

ఇటిక్యాల, జూన్ 28 ప్రభాతవార్త: సమాజంలో ఉపాధ్యాయ వృత్తి ఎంతో విలువైనదని ఉపాధ్యాయులు బోధించిన విద్య వల్ల ఎంతోమంది విద్యార్థులు అన్ని రంగాలలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకుంటున్నారని అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని ధర్మవరం గ్రామంలో జిహెచ్ఎంగా పనిచేస్తూ 12 సంవత్సరాలుగా ఇటిక్యాల మండల ఇంఛార్జి ఎంఈఓ విధులు నిర్వహిస్తున్న రాజు పదవి విరమణ సన్మాన సభ ఏర్పాటు చేశారు. పదవి విరమణ సన్మాన సభకు ముఖ్య అతిథులుగా అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత, స్థానిక ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంత్‌రెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి, ఉపాధ్యాయ ఆయా సంఘాల ప్రధాన నాయకులు, ఆయా మండలాల ఇంఛార్జి ఎంఈఓలు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఇంఛార్జి ఎంఈఓ రాజు పదవి విరమణ సన్మాన సభలో అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత, ఎంపిపి స్నేహ శ్రీధర్‌రెడ్డి, జడ్పీటిసి హనుమంతురెడ్డి, సింగిల్ విండో ఛైర్మన్ రంగారెడ్డి, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు సమాజంలో మంచి గుర్తింపు ఉంటుందని అలాగే పాఠశాలలో బోధన విషయంలో అందరిని ఒకే కుటుంబంలో భావిస్తారని ఉపాధ్యాయలు బోధించిన విద్యను విద్యార్థులు ఇష్టంతో చదువుకొని ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని పాఠశాలలో ఉపాధ్యాయులు చెప్పిన చదువులు విద్యార్థులు ఇష్టంలో చదువుకొని కలెక్టర్లు,ఎస్పీలు, డాక్టర్లు, శాస్త్రవేత్తలు, రాజకీయ ప్రజా ప్రతినిధులుగా రాణిస్తున్నారని గుర్తుచేశారు.అనంతరం పదవి విరమణ సన్మాన గ్రహీత ఇంఛార్జి ఎంఈఓరాజుదంపతులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు, జడ్పీ ఛైర్మన్ సరిత, స్థానిక ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయ సంఘాలనాయకులు ఘనంగాశాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వనపర్తి పంచాయతీరాజ్ డిప్యూటి సీఈఓ రామమహేశ్వర్‌రెడ్డి, తహసిల్దార్‌లు నరెందర్, రాజు, ఆర్ఐ భీమ్‌సేన్‌రావు, టిఎస్‌టియు ఉపాధ్యాయ సంఘం జిల్లాఅధ్యక్షులు ఆర్.రమేష్‌కుమార్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ఉపాధ్యాయులు ఆర్. మోహన్, హనుమంతు, జిల్లాలోని అన్ని మండలాల ఇంఛార్జి ఎంఈఓలు, ప్రైవేట్ పాఠశాల కరస్పాండెంట్లు ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

ప్రజల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత

వనపర్తి ప్రతినిధి జూన్ 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలోని ప్రైవేట్ ఆస్పత్రులు ల్యాబులు తనిఖీలు భాగంగా ప్రజా వైద్యశాల, సుధా నర్సింగ్ హోమ్, రాఘవేందర్ రెడ్డి క్లినిక్, శ్రీ డయాగ్నస్టిక్స్ సెంటర్‌ను స్టేట్ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ బి మోతిలాల్ ఆకస్మిక తనిఖీలు చేపట్టినారు, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ కింద నిర్వహణ, ప్రజల బాధ్యతలు, ప్రజల హక్కుల గురించి ప్రైవేట్ ఆలోపతి , ఆయుష్ క్లినిక్‌లకు అవగాహన కల్పించారు.ప్రతి క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ సేవలు, సౌకర్యాలకు సంబంధించి అన్ని ప్రమాణాలు పాటించేలా చూస్తుంది, ప్రతి ప్రైవేటు క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ రిసెప్షన్ వద్ద ధరల పట్టిక ఇంగ్లీష్, తెలుగు భాషల్లో ప్రదర్శించాలి, నిర్ణీత కనీస పరికరాలు మానవ వనరులు కలిగి ఉండాలి, అగ్నిమాపక పరికరాలు కలిగి ఉండాలి, ప్రతి ప్రైవేట్ క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేయించుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో రోగినిర్వహణ సామర్థ్యం కలిగిఉండాలి.ప్రతి ప్రైవేటు క్లినిక్ ఎస్టాబ్లిష్మెంట్ తప్పనిసరిగా ఫిర్యాదుల పరిష్కార కేంద్రము ఏర్పాటు చేయాలి.పైన తెలిపిన వివరాలతో ఏదైన ఇబ్బందులు ఉన్నట్లయితే ప్రజలు ప్రభుత్వ ఫిర్యాదు కేంద్రానికి(104) ఫిర్యాదు చేయవచ్చు అని డాక్టర్ మోతిలాల్ తెలియజేశారు, డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ ఏశ్రీనివాసులు, స్టేట్ ఏఓ శ్రీనివాసులు, కోటేశ్వరరావు ఎస్ఓ,విజయభాస్కర్ ఏఎన్ఓ,మాస్ మీడియా అధికారి చంద్రయ్య, అశోక్ ఎంబీహెచ్ఓ పాల్గొన్నారు.

ఆర్టీసీ సమస్యలపై డిఎంకు వినతి

వనపర్తి ప్రతినిధి జూన్ 28 ప్రభాతవార్త: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తామని గద్దె ఎక్కిన సిఎం రేవంత్‌రెడ్డి 6 గ్యారెంటీ లలో ఒకటైన మహిళల ఉచిత బస్సు ప్రయాణం వల్ల రోజు రోజుకు పెరుగుతున్న మహిళలు, విద్యార్థి, విద్యార్థినిల ప్రయాణాల వలన రద్దీ ఎక్కువగా ఉండి చాలీ చాలని బస్సులు ఉండటం వల్ల ప్రయాణికుల అధిక సంఖ్యలో బస్టాండు ఆవరణలో గంటల కొద్ది వేచి ఉంటున్నారు వారికి సరైనసదుపాయాలు కల్పించగలరు.వనపర్తి ఆర్టీసీ కాంప్లెక్స్ ఆదాయం మీద వచ్చిన దుర్వినియోగం చేస్తున్నారని తెలిసింది. కాబట్టి డిఎం మీద ఎంక్వేరి చేసి వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. వనపర్తి పాత బస్టాండ్‌ను పున:ప్రారంభించి మనుగడలోకి తేవాలి.వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ ప్రారంభించినప్పటికి నుంచి మూత్రశాలలు అంతంత మాత్రంగానే ఉన్నాయ్ ఇప్పటి జనాభ వాటిని పెంచే విధంగా తగు చర్యలు వెంటనే తీసుకోని నూతన మూత్రశాలలను ఏర్పాటు చేయాలి. ప్రయాణికులు కూర్చోడానికి ,తాగడానికి మంచినీటి వసతిని కల్పించాలి. సమస్యలను పరిష్కరించే విధంగా చూడాలని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి రాయన్న సాగర్ రాజనగరం రవి అనిల్ కుమార్ గౌడ్ కృష్ణ పాల్గొన్నారు.

కేంద్ర ప్రభుత్వం బొగ్గు గనుల వేలం ఆపాలి

వనపర్తి టౌన్ జూన్28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర బిజెపి ప్రభుత్వం బొగ్గు గనుల వేలాన్ని ఆపాలని అంబేద్కర్ చౌరస్తా నుండి రాజీవ్ చౌక వరకు ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండీ జబ్బార్ మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం వేలం వేస్తున్నది. సింగరేణి కంపెనీ కూడా ప్రైవేటు సంస్థలతో వేలంపాటలో పోటీ పడాలని నిర్ణయించింది. తెలంగాణలో సింగరేణికి కాలరీస్ బొగ్గు గనుల తవ్వకం కోసమే స్థాపించిన ప్రభుత్వ రంగ సంస్థ సింగరేణి సహజంగానే సింగరేణి సంస్థ బొగ్గు తవ్వాలి కానీ వేలంపాట ద్వారా ప్రైవేటు సంస్థలకు అవకాశం ఇస్తున్నది. ఇప్పటికే నాలుగు బ్లాకులను గత బీఆర్ఎస్ పాలనలో మోడీ ప్రభుత్వం ప్రైవేటు సంస్థలకు అప్పగించింది. మన రాష్ట్రము నుండి బొగ్గు గణేష్ కంపెనీ, బొగ్గు గనుల శాఖ మంత్రిగా ఉన్న కిషన్ రెడ్డి హైదరాబాదు కేంద్రంగానే వేలంపాట ప్రక్రియను ప్రారంభించడం అన్యాయం. పైగా సింగరేణి ప్రైవేటీకరించబోమని కిషన్ రెడ్డి బుకాయించారు. దేశవ్యాప్తంగా 61 బొగ్గు బ్లాక్ లను ప్రైవేటు వ్యక్తులకు ఇవ్వడానికి వేలం వేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, బాల్ రెడ్డి, లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు మండ్ల రాజు, ఆర్ఎస్ రమేష్, బాల్య నాయక్, పట్టణ కార్యదర్శి డి కురుమయ్య, నాయకులు నిక్సన్, సాయిలీల, ఉమా, రేణుక, కవిత, వెంకటయ్య, నందిమల్ల రాములు, సూర్యవంశం రాముడు, మదన్, రమేష్, బాలస్వామి, వెంకట్ రాములు, పెద్ద రాజా తదితరులు పాల్గొన్నారు.

ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా సందర్శించాలి

సిజేరియన్ చేస్తున్న వారిపై కేసులు నమోదు చేయాలి : కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి జూన్ 28 ప్రభాతవార్త: వనపర్తి జిల్లాలో సీజేరియన్ ద్వారా ప్రసవాలు అధికంగా జరుగుతున్నాయని దీనిని నివారించాల్సిన అవసరం ఉందని శుక్రవారం మధ్యాహ్నం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో వైద్యశాఖ అధికారులు డాక్టర్లతో సమీక్ష నిర్వహించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో నమోదు అవుతున్న ట్రైమిస్టర్‌లు, అనీమియా కేసులు, ప్రభుత్వ , ప్రైవేట్ హాస్పిటల్లో జరుగుచున్న ప్రసవాలు, సీజనల్ వ్యాధుల పై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలని, సీజేరియన్ కాకుండా సాధారణ ప్రసవాలు ఎక్కువగా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రైవేటు ఆసుపత్రుల్లో 54 శాతం ప్రసవాలు జరుగుతున్నాయని అందులో 75 శాతం సీజేరియన్ ద్వారా ప్రసవాలు జరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రైవేట్ ఆసుపత్రులను క్రమం తప్పకుండా సందర్శించి సీజేరియన్ కేసులపై ఆరా తీయాలన్నారు. అవసరం లేకున్నా సీజేరియన్‌చేస్తున్న వారిపైకేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ట్రైమిష్టర్ నమోదు ప్రక్రియ సజావుగా జరగాలని గర్భిణిలకు సుఖ ప్రసవం జరిగే విధంగా సజావుగా జరగాలని గర్భిణిలకు గర్భిణిలకు సుఖ ప్రసవం జరిగే వరకు క్రమం తప్ప కుండా వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. సీజనల్ వ్యాధులు డేంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వ్యాప్తి చెందకుండా దోమల నివారణకు ముందస్తు చర్యలు తీసుకోవాలని సూచిం చారు. 2021 నుండి ఇప్పటి వరకు జిల్లాలో నమోదు ఈయిన డెంగ్యూ కేసుల వివరాలు నివేదిక రూపంలో ఇవ్వాలని సూచిం చారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. జయచంద్ర మోహన్, మెడికల్ ఆఫీసర్లు, ప్రోగ్రాం ఆసర్లు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు పాటించాలి : కలెక్టర్

చిన్నంబావి,జూన్ 28 ప్రభాతవార్త: వర్షాకాలంలో పరిసరాల్లో నిల్వ నీరు ఉండకుండా శుభ్రం చేసుకునే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ సురభి ఆదేశించారు. శుక్రవారం డ్రై డే సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి, అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్‌తో కలిసి చిన్నంబావి మండలంలో పర్యటించి డ్రైడే నిర్వహణను పరిశీలించారు. చిన్నంబావి, అమ్మాయిపల్లి గ్రామాల్లో పర్యటించారు. గ్రామాల్లో డ్రైడే సందర్భంగా ప్రజలకు ఎలాంటి అవగాహన కల్పిస్తున్నారు. పరిసరాలు ఎలా ఉన్నాయి అనే విషయాలు పరిశీలించారు. వర్షాకాలంలో పరిసరాలు, మిద్దెల మీద పాత టైర్లు, కుండలు, కొబ్బరి చిప్పలు, రోళ్ళు, బాటిల్ యొక్క మూతలు వంటి వాటిలో వర్షపు నీరు చేరడం వల్ల వాటిలో దోమలు గుడ్లు పెట్టి దోమల వ్యాప్తి శరవేగంగా జరుగుతుందన్నారు. దోమల వల్ల ప్రాణాంతక డెంగ్యూ, చికెన్ గున్యా, మలేరియా వంటి వ్యాధులు వస్తాయని అందువల్ల నిల్వ నీరు ఉండకుండా ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహించాలన్నారు. డ్రైడే రోజున పంచాయతీ సెక్రెటరీ, అంగన్‌వాడి, ఆశ వర్కర్లను ప్రతి ఇంటికి వెళ్లి పరిసరాలు పరిశీలించడమే కాకుండా ప్రజలకు డ్రైడే, దోమల వ్యాప్తి ఎలా జరుగుతుందో వివరించాలన్నారు. కలెక్టర్ స్వయంగా ఇళ్ల పరిసరాలు పరిశీలించారు. పాత డబ్బాలు, కుండల్లోనిల్వ ఉన